teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 411 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 24 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ జాడేది

**గ్యారంటీల అమలుకు గ్యారంటీనే లేదని ఎద్దేవా**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**



హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మరిచిపోయిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఆరు గ్యారంటీల అమలుకు గ్యారంటీనే లేకుండాపోయిందని ఎద్దేవా చేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ టీజీపీఎస్సీ ఎదుట ధర్నాకు దిగిన బీజేవైఎం నేతలపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండించారు. సింగరేణి

మిగతా 2 లో



## ప్రైవేట్ హాస్పిటళ్ల దోపిడీపై

# సర్కార్ ఫోకస్

**దోపిడీ అరికట్టుటకు టాస్క్‌ఫోర్స్ కమిటీల ఏర్పాటు**

**కమిటీల ఏర్పాటుకు ఆరోగ్యశాఖ నిర్ణయం**

**జోన్‌కు ఓ టీమ్ చొప్పున, మొత్తం 7 టాస్క్‌ఫోర్స్‌ల ఏర్పాటు**




హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): ప్రైవేటు హాస్పిటళ్ల దోపిడీని అరికట్టడమే లక్ష్యంగా టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఆరోగ్యశాఖ నిర్ణయం తీసుకుంది. ప్రతి జోన్‌కు ఓ టీమ్ చొప్పున, మొత్తం 7 టాస్క్‌ఫోర్స్‌లను నియమించింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లోని ప్రతి నియమాన్ని ప్రైవేటు హాస్పిటళ్లు పాటించేలా చేస్తామని, ఇందుకోసమే టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు

మిగతా 2 లో




## త్వరలో ప్రతీ మహిళ ఖాతాలో రూ. 2500

జులై 1 నుంచి ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ సమాచారం

త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం

.. వివరాలు 2లో




## నీట్ పేపర్ లీక్ ఇష్యూపై సీబీఐ కేసు నమోదు

నీట్ ఇష్యూ నిగ్గు తేల్చుటకు రంగంలోకి దిగిన సీబీఐ

ఎలాంటి విషయాలు వెలుగులోకి వస్తాయోనని తీవ్ర ఉత్కంఠ

.. వివరాలు 2లో



## రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు

# రిలీజ్ చేయండి

**కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి**

హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హెూదా కల్పించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. అలాగే, మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్(ఆర్‌ఆర్‌ఆర్) పూర్తికి నిధులివ్వడంతోపాటు రాష్ట్రానికి మరిన్ని నవోదయ స్కూళ్లను మంజూరు చేయాలని విన్నవించారు. వీటితో పాటు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాడాలని

మిగతా 2 లో

## అనర్హులను గుర్తించి రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు తొలగిస్తాం



**రుణమాఫీ ప్రాసెస్‌ను వచ్చే నెల నుండి ప్రారంభిస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

ఖమ్మం, జూన్ 23 (తీన్మార్ న్యూస్): మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం

మిగతా 2 లో



**నిరుద్యోగులకిచ్చిన హామీలను**

## వెంటనే నెరవేర్చాలి

**బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్**

**యువత ఉద్యోగాలకై రోడ్డెక్కాల్సిన పరిస్థితిని నెలకొందని విమర్శలు**

హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అలమటించాల్సిన పరిస్థితిని తెచ్చారని ఆయన విమర్శించారు. ఈ మేరకు గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల డిమాండ్లపై సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. గ్రూప్

మిగతా 2 లో

## రాగల 2రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

**హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే రాష్ట్రంలో రాగల రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం రోజున ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణ బ్యూరో, జూన్ 23 (తీన్మార్ న్యూస్):ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండకూడదని హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే బయటకు వెళ్లాలని సూచించారు. సోమవారం రోజున నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణ్‌పేట్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం

మిగతా 2 లో






# కొండెక్కిన కోడి ధర.. లొల్లి చేస్తున్న ఉల్లి

**పచ్చడికి పచ్చిమిర్చి కరువు**

**నియంత్రణ లేని ధరలతో సామాన్యుడికి తప్పని కష్టాలు**

తెలంగాణ బ్యూరో, జూన్ 23 (తీన్మార్ న్యూస్): గతంలో మునుపు ఎప్పుడు లేని విధంగా కూరగాయల ధరలు అమాంతం పెరిగి ప్రజల నడ్డి విరుస్తున్నాయి, మార్కెట్లో అన్ని ధరలు ఇంచుమించు పెరిగిపోయాయి. చికెన్ ధర విషయానికొస్తే కేజీ 300

మిగతా 2 లో

**బీఆర్ఎస్ కు అంతు చిక్కకుండా**

## కాంగ్రెస్ వ్యూహాలు

గులాబీ పార్టీలో గుబులు రేపుతున్న పోచారం పార్టీ మార్పు

**నెక్స్ట్ ఎవరనే అంశంపై సతమతమవుతున్న గులాబీ అగ్రనేతలు**

**పార్టీ మార్పుపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

2



## ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్ గా కానున్న గురుకుల విద్యాలయాలు

**పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లు**

హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల



## ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్

**టీబీజేపీ చీఫ్ గా కావాల్సింది స్ట్రీట్ ఫైటరా.. రియల్ ఫైటరా**

**కుంభస్థలాన్ని కొట్టేవాడే అధ్యక్షుడిగా కావాలి**

**గల్లీలో కొట్లాడేవాళ్లు కాదని స్పష్టం చేసిన ఈటెల**

.. వివరాలు 2లో



# ఫ్రైవేట్ హాస్పిటళ్ల దోపిడీపై సర్కార్ ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

చేస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ ఇదివరకే ప్రకటించారు. ఈ మేరకు అధికారులు టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి టాస్క్‌ఫోర్స్‌లో హెడ్ ఆఫీసు నుంచి ఉన్నతాధికారులు, జిల్లాల్లో పనిచేసే అధికారులు, డాక్టర్లు ఉండేలా టీమ్‌లను కూర్పు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లు ప్రైవేటు హాస్పిటళ్లలో తనిఖీలు చేస్తూ, చట్టం ప్రకారం అన్ని నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటాయని అధికారులు చెబుతున్నారు. అలాగే, ప్రభుత్వ దవాఖానల్లో కూడా చట్ట ప్రకారం అన్ని వసతులు ఉండేలా తనిఖీలు చేపడుతాయంటున్నారు. రాష్ట్ర స్థాయిలో మంత్రి కింద పనిచేసేలా మరో టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. ఫుడ్ సేఫ్టీ యాక్ట్, డ్రగ్స్ కంట్రోల్ యాక్ట్ అమలుకు కూడా వేర్వేరుగా టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను నియమించబోతున్నారు.

# పార్లమెంట్ లో ప్రారంభం కానున్న 18వ లోక్‌సభ సమావేశాలు

న్యూ ఢిల్లీ, జూన్ 23 (తీన్మార్ న్యూస్): 18వ లోక్‌సభ తొలి సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సెషన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం మరియు ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన లోక్‌సభ ఎంపీలతో ప్రమాణం చేయిస్తారు. కొత్త లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈ నెల 26న జరగనుండగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27న లోక్‌సభ, రాజ్యసభల ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ నెల 27న రాజ్యసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 3వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి.

# రాగల 2రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

పడే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం రోజున కూడా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హైదరాబాద్ విషయానికి వస్తే ఆదివారం రోజున ఆకాశం సాధారణంగా మేఘావృతమైన ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాయంత్రం/రాత్రి సమయంలో నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. నగరంలో గరిష్టంగా 33 డిగ్రీల ఉష్ణోగ్రత, కనిష్టంగా 24 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు నైరుతి దిశలో గంటకు 6 నుంచి 10 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# జీహెచ్‌ఎంసీలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందడుగు

**అధికారులతో ఫోన్లో సమస్యలను విన్నవించేందుకు అవకాశం**




హైదరాబాద్, జూన్ 23 (తీన్మార్ న్యూస్): చాలా ఏండ్ల తర్వాత హైదరాబాదీలకు గొప్ప అవకాశం లభించింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. హైదరాబాద్ వాసులు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు విన్నవించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. హైదరాబాద్ నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రజావాణిలో భాగంగా హైదరాబాద్ వాసులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావొచ్చు. ప్రజావాణికి హాజరుకాలేని వారు నేరుగా జీహెచ్‌ఎంసీ అధికారులతో ఫోన్ కాల్ మాట్లాడి తమ సమస్యలను విన్నవించేందుకు అవకాశం కల్పించారు. 040-23222182 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. జీహెచ్‌ఎంసీ జోనల్, సర్కిల్ కార్యాలయాల్లోనూ సమస్యలపై ఫిర్యాదు చేయొచ్చని అధికారులు తెలిపారు.

# నీట్ పేపర్ లీక్ ఇష్యూపై సీబీఐ కేసు నమోదు




న్యూ ఢిల్లీ, జూన్ 23 (తీన్మార్ న్యూస్): దేశంలో సంచలనం రేపుతోన్న నీట్- యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్, గ్రేస్ మార్కుల కేటాయింపు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. నీట్ పేపర్ లీక్ ఇష్యూపై తాజాగా కేంద్ర దర్యాప్తు సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కేసు నమోదు చేసింది. నీట్ ప్రవేశ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తడంతో దిద్దుబాటు చర్యలకు దిగిన కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిన విషయం తెలిసిందే. సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశంతో నీట్ ఇష్యూను నిగ్గు తేల్చేందుకు తాజాగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి రంగంలోకి దిగింది. బీహార్‌లో జరిగిన నీట్ పేపర్ లీక్‌తో పాటు గ్రేస్ మార్కులపై కేటాయింపుపై సీబీఐ ఎంక్వైరీ చేయనుంది. నీట్ యూజీ ఎగ్జామ్ ఇష్యూలో వస్తోన్న అన్నీ ఆరోపణలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనుంది. సీబీఐ ఎంట్రీతో ఈ కేసులో ఎలాంటి విషయాలు వెలుగులోకి వస్తాయోనని తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# అనర్హులను గుర్తించి రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు తొలగిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

చాలా మంది అనర్హులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారని ఇకపై అనర్హులను గుర్తించి వారందరికీ రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని, రుణమాఫీ ప్రాసెస్‌ను వచ్చే నెల నుండి ప్రారంభిస్తామని క్లారిటీ ఇచ్చారు. రెండు లక్షల రుణమాఫీకి తెలంగాణ కేబినెట్ సైతం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు గజం స్థలం కూడా ఇవ్వలేదని మేం మాత్రం అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. పాలేరులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.

# రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు రిలీజ్ చేయండి

**మొదటి పేజీ తరువాయి**

కోరారు. శనివారం నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఢిల్లీలోని భారత్ మండపంలో కేంద్ర బడ్జెట్ సన్నాహక సమావేశం, 53వ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్ జరిగాయి. ఈ సమావేశాలకు తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు శ్రీదేవి, కృష్ణ భాస్కర్ హాజరయ్యారు. అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. ఈ భేటీల్లో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వానికి కొన్ని సలహాలు, సూచనలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రాలకు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను (సీఎస్ఎస్) అనౌన్స్ చేసినప్పుడు ఎలాంటి బ్రాడింగ్ షరతులు, పరిమితులు లేకుండా వెసులుబాటు కల్పించాలని కోరినట్టు తెలిపారు. సీఎస్ఎస్ లను పున: సమీక్షించి, అనవసరమైన పథకాలను తొలగించి, ఆప్షనల్‌గా కొత్త పథకాలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని సూచించామన్నారు. ప్రత్యేక ఆర్థిక సాయం పథకాన్ని ఏడాదికి రూ. 2.5 లక్షల కోట్లకు పెంచి, అన్ని కేంద్ర పథకాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. దేశంలో యువతీ యువకుల నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకొని స్కిల్ డెవలప్ మెంట్‌సెంటర్లు, ఉద్యోగావకాశాలు కల్పించే పరిశ్రమల ఏర్పాటుపై కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయాలు జరగాలని చెప్పామన్నారు. రాష్ట్రాలకు ఆర్థిక సంఘాల సిఫార్సుల ప్రకారం పన్ను విభజనలో వారి వాటా తగ్గిందని, అందువల్ల మొత్తం పన్ను ఆదాయానికి సెస్‌లు, సర్ చార్జీల వాటా 10% మించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు.

**వెనకబడిన జిల్లాలకు ఫండ్స్ కోసం వినతి**

దేశంలో తెలంగాణ అనేక రంగాల్లో గొప్ప పురోగతిని సాధించడంతో పాటు జాతీయ ఆర్థిక వ్యవస్థకు విలువైన భాగస్వామిగా ఉందని భట్టి అన్నారు. సీఎస్ఎస్ కింద విడుదలయ్యే నిధుల తగ్గింపు, కేంద్ర పన్నుల వాటాల్లో నష్టం వంటి రెండు ప్రధాన అంశాలతో ఇబ్బందులు పడుతున్నదని చెప్పారు. సీఎస్ఎస్ ల కింద 2023-24 ఏడాదికిగానూ రూ.4.60 లక్షల కోట్లు



కేంద్రం రిలీజ్ చేయగా, తెలంగాణకు రూ.6,577 కోట్లు మాత్రమే వచ్చాయని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టం- 2014, సెక్షన్ 94(2) కింద తెలంగాణలోని ఆనాటి 9 వెనకబడిన జిల్లాలకు ఏటా రూ.450 కోట్లు ఇచ్చేలా చట్టంలో పొందుపరిచారన్నారు. ఈ నిధుల విడుదలలో కేంద్రం జాప్యంతో రూ.2,250 కోట్లు రాష్ట్రానికి పెండింగ్‌లో పడిందని చెప్పారు. ఈ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరామన్నారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ప్రస్తుత అన్ని జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి, ఈ గ్రాంటును వచ్చే ఐదేండ్లు పొడిగించాలని విజ్ఞప్తి చేశామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన మొదటి ఏడాది సీఎస్ఎస్ గ్రాంట్ల రూపంలో తెలంగాణకు కేటాయించిన రూ.495.21 కోట్లను కేంద్రం పొరపాటుగా ఏపీకి విడుదల చేసిందని, ఈ మొత్తాన్ని తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

**కోయగూడ, ఇల్లందు గనులు సింగరేణికి ఎందుకు రాలేదు?**

సింగరేణి బొగ్గు గనుల వేలానికి సంబంధించిన అంశంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భట్టి కౌంటర్ ఇచ్చారు. బొగ్గు గనుల వేలం చట్టాన్ని బీజేపీ తీసుకొస్తే దానికి బీఆర్ఎస్ ఓట్లు వేసి మద్దతు తెలిపిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్ మద్దతు ఇవ్వడం వల్లే 2014-2023 మధ్య వేసిన వేలంలో ప్రైవేట్ కంపెనీలకు ఈ బొగ్గు గనులు దక్కాయని చెప్పారు. కేటీఆర్ చెబుతున్నట్టు బీఆర్ఎస్ ఆ వేలాన్ని అడ్డుకుంటే కోయగూడ, ఇల్లందులో చేసిన రెండు ఆక్షన్‌లు సింగరేణికి రావాలి కదా అని ప్రశ్నించారు. సింగరేణికి రాకుండా ప్రైవేటు కంపెనీలకు ఎందుకు వెళ్లాయో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. అది కూడా వాళ్లకు సంబంధించిన అవంతిక, 'అరబిందో'లకే వేలం దక్కేలా చేశారని ఆరోపించారు. ఈ అవంతిక, అరబిందో అనే కంపెనీలు ఎవరివో.. వీటి వెనక ఎవరు ఉన్నారు.. అనేది ఇన్వెస్ట్ గేషన్ జర్నలిస్టులు బయటకు తీయాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇంకెక్కడ ఉందని, వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుస్తుందని భట్టి ధీమా వ్యక్తం చేశారు.

**వంద శాతం రుణమాఫీ చేస్తం**

రాష్ట్రంలో 100 శాతం రుణ మాఫీ చేస్తామని, అర్హులైన వారందరికీ రూ.2 లక్షల లోపు రుణమాఫీ వర్తిస్తుందని భట్టి క్లారిటీ ఇచ్చారు. లబ్ధిదారుల అకౌంట్లలో ఈ నిధులను జమ చేయనున్నట్టు తెలిపారు. జీతాల చెల్లింపులపై జూనియర్ డాక్టర్లు చేస్తోన్న సమ్మెపై భట్టి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు చెల్లించేలా స్ట్రీం లైన్ చేస్తున్నట్టు తెలిపారు. తొలుత ప్రభుత్వ ఉద్యోగులు, తర్వాత కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఇతర బిల్స్ అంశాలను ఒక్కటొక్కటిగా క్లియర్ చేస్తున్నామని స్పష్టం చేశారు.

# త్వరలో ప్రతీ మహిళ ఖాతాలో రూ. 2500

తెలంగాణ బ్యూరో, జూన్ 23 (తీన్మార్ న్యూస్): గతేడాది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకు ఆఫీసర్లు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దఎత్తున ప్రాధాన్యత కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 జమ చేస్తామని ప్రకటించారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈ స్కీంను జూలై 1 నుంచి ప్రారంభించనున్నట్టు తెలిస్తోంది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని ఇప్పటికే చాలాసార్లు ప్రకటించారు. ఇప్పుడు తాజాగా మహిళలకు డబ్బులు పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా అకౌంట్లో నెలనెలా రూ.2,500 జమ కానున్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే




నగదు అందేలా నిబంధనలు తీసుకొస్తున్నట్టు సమాచారం. ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దరఖాస్తుదారు తెలంగాణ నివాసియై వుండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యాజమని అయి ఉండాలి. అలాగే బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తుదారు తప్పనిసరిగా వివాహం చేసుకోవాలి. ఒక కుటుంబం నుంచి ఒక మహిళ మాత్రమే పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది. దరఖాస్తుదారు కుటుంబం సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ స్కీమ్‌పై సీఎం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడమే మిగిలి ఉంది. సమాజంలో మహిళకు సాధికారత, ప్రోత్సాహం అందించడమే 'మహాలక్ష్మి' పథకం లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తోంది. స్త్రీని శక్తిమంతం చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపింది. మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు, వారి జీవనశైలిని మెరుగుపరచుకోవడంతో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని పొందడం, తద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చనే ఆలోచనతో ఈ పథకాన్ని మొదలుపెడుతున్నామని ప్రభుత్వం చెబుతోంది.

# బీఆర్ఎస్ కు అంతు చిక్కకుండా కాంగ్రెస్ వ్యూహాలు

తెలంగాణ బ్యూరో, జూన్ 23 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత స్టేట్ పాలిటిక్స్‌లో కీలక పరిణామాలు చేసుకుంటున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో ఆశించినన్ని సీట్లు రాకపోవడంతో అధికార కాంగ్రెస్ పార్టీ అపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపింది. నేరుగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. బీఆర్ఎస్ హై కమాండ్‌కు అంతు చిక్కకుండా వ్యూహాలు రచించి సైలెంట్‌గా టాస్క్ పూర్తి చేస్తున్నారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, కేసీఆర్‌కు నమ్మిన బంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మార్పు అపరేషన్ గులాబీ పార్టీలో గుబులు రేపుతోంది. ఎలాంటి అనుమానం రాకుండా, ఒక్క లీక్ లేకుండా పోచారం పార్టీ మార్పు ఎపిసోడ్‌ను కాంగ్రెస్ పార్టీ కంప్లీట్ చేసింది. దీంతో బీఆర్ఎస్ అధిష్టానంలో టెన్షన్ మొదలైంది. నెక్స్ పార్టీనే వీడేది ఎవరనేది సైతం గులాబీ అగ్రనేతలకు అంతుచిక్కడం లేదు. మరి కొందరు గులాబీ ఎమ్మెల్యేలు సైతం త్వరలోనే కారు దిగి కాంగ్రెస్ గూటికీ చేరుతారని పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే పార్టీ మార్పుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న పల్లా.. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తనను పార్టీ మారాలని ఒత్తిడి చేస్తోందని, కానీ ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పార్టీ మారేందుకు ఒప్పుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే తన కుటుంబంపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిందని మండిపడ్డారు. కేసులు, అరెస్టులు, జైలుకు వెళ్లడం తమకు కొత్త కాదని.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎన్నో సార్లు జైలుకు వెళ్లామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్నడూ ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌గా కానున్న గురుకుల విద్యాలయాలు

**మొదటి పేజీ తరువాయి**

పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టింది. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లు నిర్మిస్తారు. తొలుత పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లను నిర్మిస్తారు. అటుపై దశల వారీగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌లు నిర్మిస్తారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై ఆదివారం సాయంత్రం సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ



సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి ఆర్కిటెక్చర్లు రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యా బోధనకు వీలుగా తరగతి గదులతో పాటు, విద్యార్థులకు అన్ని వసతులుండేలా అధునాతన భవనాలు నిర్మించాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నేషనల్ స్కూళ్లకు దీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు. దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేస్తారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థుల ప్రతిభా పాటవాలతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంకల్పించింది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని భావిస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ జాడేది

**మొదటి పేజీ తరువాయి**

కార్మికుల సంక్షేమం కోసం కేంద్రం పనిచేస్తున్నదని వెల్లడించారు. సింగరేణి ప్రైవేటీకరణ శుద్ధ అబద్ధమని స్పష్టంచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు అత్యంత పారదర్శకంగా బొగ్గు గనుల వేలం కొనసాగుతున్నదని, 107 బొగ్గు గనులు వేలం వేయగా భారీగా ఆదాయం సమకూరిందని వివరించారు. బొగ్గు గనుల వేలం ద్వారా వచ్చే ఆదాయంలో ఒక్కపైసా కూడా కేంద్రం తీసుకోదని, కార్మికుల సంక్షేమం కోసమే ఈ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కొండెక్కిన కోడి ధర.. లొల్లి చేస్తున్న ఉల్లి

**మొదటి పేజీ తరువాయి**

దగ్గర ధర పలుకుతుంది, అదేవిధంగా పచ్చిమిర్చి 120 రూపాయలు చొప్పున కిలో ధర పలుకుగా, ఉల్లిగడ్డ 50 నుంచి 60 రూపాయల వరకు ధర పలకడంతో ఇంట్లో మహిళలు పెరుగుతున్న ధరలతో ఆందోళన చెందుతున్నారు, చివరకు పచ్చిమిర్చితో పచ్చడి చేసుకోవడానికి కూడా మిర్చి ధర ఏకంగా 120 రూపాయలు పలకడం వల్ల సామాన్య ప్రజలు తో సైతం పచ్చిమిర్చికి దూరం అయిపోతున్నారు. పచ్చిమిర్చితో పాటు చికెన్ ధర కూడా 300 రూపాయలకు కేజీ చొప్పున విక్రయించడం కేజీ ఉల్లిగడ్డ 50 నుంచి 60 రూపాయల వరకు మార్కెట్లో ధర పెరిగింది, చికెన్ వంట చేయాలన్నా కూరగాయలు ఆకుకూరలు వంట చేయాలన్న ప్రతి ఇంటి వంటింటి మహిళలు తప్పకుండా ఉపయోగించే టమాటా ధర, ఉల్లి ధర, పచ్చిమిర్చి ధర, పెరగడంతో వంటల్లో నిత్యం ఉపయోగించే పై వస్తువులు ఇంట్లో కనిపించకుండా పోతున్నాయి, టమాటా ధర విషయానికొస్తే 80 నుంచి 90.రూపాయల వరకు కేజీ టమాట అమ్ముతున్నారు, ధరల మీద ధరలు పెరిగినప్పటికీ ప్రజలు ఏ విధంగా బతకాలని ప్రశ్నిస్తున్నారు, ధరల పెరగడానికి ప్రధాన కారణం మార్కెట్లో కూరగాయలు ఆకుకూరలు పంటలు నష్టపోవడం అనేక కారణాలవల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలను నియంత్రించవలసినప్పటికీ ధరల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ధరలు పెరుగుతున్నాయని ప్రజలంటున్నారు. వీటితోపాటు ఆకుకూరల ధరలు కూడా పెరిగినవి వర్షాభావ పరిస్థితులు తోటలకు తెగుళ్లు వంటి సమస్యల వల్ల ఉత్పత్తి తగ్గి ధరలు పెరుగుతున్నాయని అయినా కూడా వ్యాపారస్తులు తమ జీవనోపాధి కోసం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నాణ్యత లేని టమాట, పచ్చిమిర్చి, ఉల్లిగడ్డ విక్రయిస్తూ కాలం గడుపుకుంటున్నారు. ఎక్కడ గత్యంతరం లేని సామాన్య ప్రజలతో సహితం తప్పని పరిస్థితులలో పావు కేజీ చొప్పున కొనుగోలు చేసి నెల రోజులు గడపకుంటూ జీవిస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు కళ్లెం వేయాలని ప్రజలకు పరిచయం పై ఏర్పాట్లు చేయాలని, నాణ్యతతో కూడిన కూరగాయలు ఆకుకూరలు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగులకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**మొదటి పేజీ తరువాయి**

అభ్యర్థులు, నిరుద్యోగుల ఆవేదనను కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకుంటుందని ఆశించామని, కేబినెట్ సమావేశంలో వారికి న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని ఎదురుచూశామని ఆయన పేర్కొన్నారు. కానీ, అందరి ఆశలు అడియాశలు చేసేలా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండానే కేబినెట్ సమావేశాన్ని ముగించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్1 ఉద్యోగాలకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 2 లక్షల ఉద్యోగాలను గుర్తించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతిని కూడా వెంటనే చెల్లించాలన్నారు. గ్రూప్-2కు 2వేల ఉద్యోగాలు, గ్రూప్-3 కి 3వేల ఉద్యోగాలు కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల మధ్య కాలవ్యవధి చాలా తక్కువ ఉండడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని, ఒత్తిడికి గురవుతున్నారని హరీశ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై ఎంపీ ఈటల రాజేందర్ కౌంటర్

తెలంగాణ బ్యూరో, జూన్ 23 (తీన్మార్ న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం రాజా సింగ్, ఈటల రాజేందర్ మధ్య గట్టి పోటీ నడుస్తున్నట్లు తెలుస్తోంది. అధ్యక్ష పదవిని తామే దక్కించుకోవాలని ఒకరిపై ఒకరు మాటలతో దాడి చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పార్టీ అధ్యక్ష పదవిని అగ్రెసివ్‌గా ఉండే వ్యక్తి కేటాయించాలని ఇటీవల రాజా సింగ్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఈటల రాజేందర్ స్పందించారు. పార్టీ అధ్యక్షుడిగా ఫైటర్ కావాలని అంటున్నారని ఎలాంటి ఫైటర్ కావాలి.. స్ట్రీట్ ఫైటరా.. రియల్ ఫైటరా అని ప్రశ్నించారు. తాను ఐదుగురు ముఖ్యమంత్రులతో కొట్లాడానని చెప్పుకొచ్చారు. సందర్భం వచ్చినప్పుడు కుంభస్థలాన్ని కొట్టే దమ్మున్నోడు పార్టీ అధ్యక్షుడిగా కావాలని తెలిపారు. అంతేతప్ప గల్లీలో కొట్లాడేవాళ్లు కాదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎలాంటి వ్యక్తిని ఎన్నుకోవాలో తెలియజేస్తూ రాజాసింగ్ ఇటీవల ఒక వీడియోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. సీనియర్లకే అధ్యక్ష పదవి ఇవ్వాలని రాజా సింగ్ ఆ వీడియోలో కోరారు. దేశం, ధర్మం పట్ల అవగాహన ఉన్న వ్యక్తికే అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలోని 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీల అభిప్రాయం తీసుకున్నాకే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఈటల మాట్లాడుతూ పార్టీలో కొత్త, పాత నాయకుల్లో ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదని స్పష్టం చేశారు. పార్టీ అంటే కేవలం ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించుకోవడం కాదని తెలిపారు. కొత్త నాయకులు, కొత్త కార్యకర్తలు వస్తేనే పార్టీ గెలవగలుగుతుందని చెప్పారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఓటరు చేతిలోనే పవర్ అస్త్రం

ఎన్నికలంటే లెక్కలు. రాజకీయ సమీకరణాలు.. కూడికలు... తీసివేతలు.. కానీ చివరికి ఏదో వస్తుందో అదే అన్సర్. చివరకు మిగిలేది అదే.. సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి.. కొత్త ప్రభుత్వాలు కొలువు తీరాయి. ఇక రాజకీయ పార్టీలు, నేతలు తప్పు ఎక్కడ జరిగిందని లెక్కలు వేసుకుంటున్నాయి. మెజార్టీలు ఎక్కడ తగ్గాయి.. ఎందుకు తగ్గాయి.. ఓటమికి కారణాలపై దృష్టి పెట్టాయి. అయితే పరిస్థితిలో ఈ ఎన్నికల్లో ఎవరికి ఏం మిగిల్చాయి. దేశంలోని కొద్ది మంది ముఖ్యనేతలకు ఈ ఎన్నికల తర్వాత చివరకు మిగిలిందేంటి అన్న విశ్లేషణ ఇప్పుడు చూద్దాం.. ఏ పార్టీని అధికారం పీఠం ఎక్కించాలన్నా వారిని గద్దె దించాలన్నా ఓటరు మహాశయుడే కీలకం అని మరోసారి సార్వత్రిక ఎన్నికలు తేల్చి చెప్పాయి. ఎన్ని రాజకీయ విన్యాసాలు చేసినా.. ఓటరు తాను నమ్మివారికి, నచ్చిన వారికి మాత్రమే ఓటు వేస్తాడని రుజువు చేశాయి ఈ ఎన్నికలు. అయితే ఈ ఎన్నికలను ఓటరు కోణంలో చూస్తే చివరకు మిగిలిందేంటి అన్న ప్రశ్న వేసుకుంటే ప్రతీ ఐదేళ్ల తర్వాత ఎంతటి బలమైన పాలకుడినైనా మార్చగలిగే శక్తి నాదే అన్న సంతృప్తి ఓటరుకు మిగిలింది.ప్రధాన నరేంద్రమోదీ విషయానికి వస్తే 400 మార్కు దాటుతామని పదే పదే చెప్పినా అంత సీన్ లేదు అంటు బొటాబొటి మార్కులతో నరేంద్రమోదీని ప్రధానిగా పాస్ చేశారు. మళ్లీ అవకాశం ఇస్తున్నామంటే.... కొంచెం జాగ్రత్తగా ఉండమని ఓటర్లు హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో 240 సీట్లే బీజేపీ గెల్చినా మళ్లీ అధికారంలోకి రాగలిగామన్న సంతృప్తి ఈ ఎన్నికల తర్వాత ప్రధాని నరేంద్రమోదీకి మిగిలింది.మోదీ తర్వాత దేశ రాజకీయాల్లో ముఖ్యమైన వ్యక్తి రాహుల్ గాంధీ. కాంగ్రెస్ అగ్రనేత. ఈ ఎన్నికల ద్వారా పని చేస్తే ఫలితం ఉంటుందని ఓటరు తీర్పు చెప్పి మరీ రుజువు చేశాడు. రెండు దఫాలుగా దేశంలో చేసిన పాదయాత్రకు చిహ్నంగా కాంగ్రెస్‌కు 99 సీట్లు కట్టబెట్టాడు. 2019 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ సీట్లు రెట్టింపు అయ్యాయి. అధికారంలోకి రాకపోయినా దరిదాపుల్లోకి ఇండియా కూటమిని తీసుకువచ్చామన్న తృప్తిని ఈ ఎన్నికలు మిగిల్చాయి. భవిష్యత్తులో కాంగ్రెస్‌ను దేశ రాజకీయాల్లో నిలబెట్టగల సామర్థ్యం ఉందని రుజువు చేసుకున్న సంతృప్తి రాహూల్‌ది. యూపీకి వెళ్తే అఖిలేశ్ యాదవ్. హేమాహేమిల్లాంటి రాజకీయ ఉద్దండులు తమ రాష్ట్రం నుంచి పోటీలో ఉన్నా సమాజ్ వాదీ పార్టీని రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిపారు. అదే రాష్ట్రం నుంచి ప్రధాని మోదీ పోటీ చేసినప్పటికీ.. ఆయన్ని ఎదుర్కొని మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నారు. 80 ఎంపీ సీట్లకు బీజేపీ కూటమి 36 స్థానాలే గెల్చుకుంటే, సమాజ్ వాదీ ఉన్న ఇండియా కూటమి 43 స్థానాల్లో గెలిపించిన నేతగా అఖిలేశ్‌కు ఈ ఎన్నికలు జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చాయి.

దీదీ మమతా బెనర్జీ మరో దఫా పశ్చిమ బెంగాల్ తన ఇలాఖా అని చాటి చెప్పారు. బీజేపీని అడ్డుకోవడంలో తనకు తిరుగులేదన్న సంకేతం ఈ ఎన్నికల ఫలితాల ద్వారా చెప్పగలిగారు. యూపీ, మహారాష్ట్ర తర్వాత అత్యధిక ఎంపీలున్న రాష్ట్రం పశ్చిమ బెంగాల్. ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్ 29 సీట్లలో గెలిచి సత్తా తగ్గలేదని నిరూపించుకుంది. 2019 ఎన్నికలతో పోల్చితే అదనంగా 7 సీట్లు గెల్చుకుంది. బీజేపీ 12 సీట్లే గెల్చుకుంది. 2019తో పోల్చితే 6 సీట్లు కోల్పోయింది. జాతీయ రాజకీయాల్లో తన పాత్ర ఎంతో కీలకమని, మోదీని అడ్డుకునే నేతల్లో తాను ఉన్నానన్న సంతృప్తి దీదీకి ఈ ఎన్నికలు మిగిల్చాయి.ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్‌లో 3 ఎంపీ స్థానాలను గెల్చుకుంది. అయితే ఈ ఎన్నికల నేర్పింది పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఇద్దరు జైలు కెళితే పార్టీని నడిపే రెండో తరం నేతలు లేని పరిస్థితి. ఆ ప్రభావం పార్టీపై ఎలా ఉందో కేజ్రీవాల్‌కు నేర్పాయి. అంతా తానై నడిపిస్తే ఏ పరిస్థితి ఎదుర్కోవాల్సివస్తుందో ఈఎన్నికల ఫలితాలు ఓ పాఠం.విషయానికి వస్తే అత్యధిక కాలం ఓ రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తిగా రికార్డు కొడదామన్న బీజేడి అధినేత నవీన్ పట్నాయక్ ఈఎన్నికలు గట్టి దెబ్బ తీశాయి. అధికార పీఠాన్ని బీజేపీకి ఒదులుకోవాల్సిన పరిస్థితిని కల్పించాయి. 21 పార్లమెంట్ స్థానాల్లో 20 బీజేపికి ఓటరు కట్టబెట్టారు. 145 అసెంబ్లీ స్థానాలకు బీజేపీ తొలిసారి 78 స్థానాలు గెలిచి అధికారం చేజిక్కించుకుంది. ప్రజలకు దూరంగా అధికారులతో ప్రభుత్వాన్ని నడపితే.. తమ తీర్పు ఇలా ఉంటుందన్న అనుభవాన్ని ఓటర్ ఈ ఎన్నికల ద్వారా రుచి చూపించారు.తమిళనాడు విషయానికొస్తే బీజేపీకి డోర్ తెరిచేది లేదంటూ తమిళ ఓటరు.. స్టాలిన్ కే విజయాన్ని కట్టబెట్టారు. 39 పార్లమెంట్ సీట్లలో డీఎంకే కూటమినే గెలిపించారు. హిందుత్వ ఎజెండా ఇక్కడ చెల్లదని తమిళ ఓటరు చెప్పకనే చెప్పారు. తన నాయకత్వానికి తిరుగులేదన్న ఆత్మవిశ్వాసం డీఎంకే అధినేత స్టాలిన్‌కు కట్టబెడితే... అమ్మ లేని పార్టీ అన్నాడీఎంకే నాయకత్వంపై ప్రశ్నలు తలెత్తే పరిస్థితిని కల్పించాయి.తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు కీలకనేతలకు మాత్రం ఈ ఎన్నికలు విషాదాన్ని నింపాయి. మరో ఇద్దర నేతల్లో ఆనందాన్ని నింపాయి. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టి, ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు తెలుగు ఓటరు పట్టం కట్టారు. ఏపీలో చంద్రబాబు, పవన్ కూటమి సూపర్ హిట్ కొట్టగా, జగన్ ఈ ఎన్నికల్లో అట్టర్ ప్లాప్ అయ్యారు. అధికారం శాశ్వతం కాదని, ఆ స్టీరింగ్ ఓటరు చేతిలోనే ఉందని తెలుగు ఓటర్ నిరూపించారు.

# దేశ చరిత్రలో 47 లక్షల రైతులు రూ.31 వేల కోట్ల రుణమాఫీ

### ఏకకాలంలో రైతు 2 లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం
### ఏక కాలంలో రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యం
### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 23(తీన్మార్ న్యూస్): రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో మొదటిసారిగా ఏకకాలంలో రూ.31 వేల కోట్లను మాఫీ చేయబోతున్నమని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించి, ముఖ్యమంత్రికి పాలాభిషేకం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జియంఆర్ మాట్లాడుతూ 47 లక్షల మంది రైతులు రూ.31 వేల కోట్లు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏక కాలంలో రుణమాఫీ అనేది కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ విడతలు, విడతలుగా చేసిందని, బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయిందని అన్నారు. గత సర్కార్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతూ, రైతులను ఆత్మహత్యలవైపు నడిపించిందని విమర్శించారు. 2004లో కరీంనగర్లో జరిగిన సభలో తెలంగాణ ఏర్పాటుకు సోనియాగాంధీ మాటిచ్చి, పార్టీ విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్లో రాహుల్ గాంధీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, ఇప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం 2014లో రూ.16 వేల కోట్లు, 2018లో రూ.12 వేల కోట్ల మొత్తంగా పదేండ్లలో రెండు దఫాలుగా రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసిందని చెప్పారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం దేశ చరిత్రలో మొదటిసారిగా ఏకకాలంలో రూ.31 వేల కోట్లను మాఫీ చేయబోతున్నదని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీకి సిద్ధమవడంతో ప్రతిపక్ష నేతలు తట్టుకోలేకపోతున్నారని, రుణ మాఫీ పై తప్పుడు ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి కేబినెట్ నిర్ణయం జీవో గా మారుతుంది, కేబినెట్ నిర్ణయం శిలా శాసనం అన్న సంగతి, మంత్రిగా చేసిన నిరంజన్ రెడ్డి లాంటి వారికి తెలియపోవడం శోచనీయమని, కాంగ్రెస్ ను విమర్శించే హక్కు నిరంజన్ రెడ్డికి లేదని జియంఆర్ మండిపడ్డారు.రెండు లక్షల రుణమాఫీ గతంలో ఎవరు చేయలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదని తెలిపారు. అదేవిధంగా డిగ్రీ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే జియంఆర్ కృతజ్ఞతలు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో పదేళ్లు ఉండి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకుండా విద్యార్థులను మోసం చేసిందన్నారు, తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించి దేవరకద్ర నియోజకవర్గ విద్యార్థుల దశాబ్దాల కల నెరవేర్చమని జియంఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎ వినోద్ ,సంజీవ్ ముదిరాజ్, వెంకటేష్, చంద్రకుమార్ గౌడ్, మహబూబ్నగర్ నియోజకవర్గ యువ నాయకులు మిథున్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని సత్కరించిన టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, జూన్ 23 ( తీన్మార్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన టీపీఆర్టీయూ వ్యవస్థాప అధ్యక్షులు సత్కరించి మాట్లడుతూ 30 ఏళ్ల భాషా పండితుల కల నెరవేర్చడమే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఉపాధ్యాయులకు బదిలీలకు అవకాశం కల్పించడమే కాకుండా ఈ ప్రక్రియ అంతా గతంలో ఎప్పుడు లేనంత న్యాయపరంగా ఎన్ని చిక్కుళ్ళు వచ్చినా ఎక్కడ తప్పులు లేకుండా వ్యక్తులకు ప్రాధాన్యత కాకుండా మొత్తం వ్యవస్థకు ప్రముఖ ప్రాధాన్యత ను ఇచ్చేటట్టు అధికారులను పురమాయించి అనునిత్యము అధికారులతో చర్చిస్తూ ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రికి ఆదివారం విద్యాశాఖ అధికారులు మాణిక్ రాజ్ ముఖ్యమంత్రి ప్రధాన సహాయకులు బుర్రా వెంకటేశం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మరియు శ్రీమతి విజయ దేవసేనలతో కలిసి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలో సుమారు 38 సంఘాలు ఈరోజు ముఖ్యమంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. మాట తప్పని ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందే ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయంలోగా అంటే జులై 1వ తేదీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చూడతామని ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పి దగ్గరుండి దశాబ్ద కాలంపైగా ఉన్న ఎన్నో అపరిష్కృత సమస్యలను తీర్చి బదిలీలు పదోన్నతులు అక్రిడేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారుఉన్నంతకాలం విద్యా వ్యవస్థకు మంచి రోజులు ఉంటాయని ఆయన అన్నారు.

# రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల హర్షం



పరకాల, జూన్ 23 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయలు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసే విధంగా కేబినెట్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కేబినెట్ తీర్మానం పట్ల సంతోషం వ్యక్త పరుస్తూ మన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ సమన్వయ కమిటీ మెంబర్ కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని వెలమవాడలో రేవంత్ చిత్రపటానికి రైతులచే పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షులు కొయ్యడా శ్రీనివాస్, కొక్కిరాల తిరుపతిరావ్, మినుపాల బాపురావ్, గంద్ర ప్రకాష్, దగ్గు కాంతారావు, రవీందర్ రావ్,జగన్ రావ్,కొక్కిరాల రాజేశ్వరరావు, సంజీవ్, విద్యాసాగర్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ నూతన కమిటీ ఎన్నిక



గరిడేపల్లి, జూన్ 23 ( తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రంలోని పోనుగోడు గ్రామములో అంబేద్కర్ యూత్ నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నట్టు అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతన కమిటీ అధ్యక్షునిగా నందిపాటి నరేష్ ఉపాధ్యక్షుడు చిటికెల కిరణ్, కోశాధికారి లంకపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి ఒగ్గు మహేష్, సభ్యులుగా ఇరుగు అనిల్,కదురు మహేష్, చిలక మధు, ను ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా నందీపాటి నరేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకునందుకు అంబేద్కర్ యూత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి మల్లయ్య, నందీపాటి సామ్రాట్, నందిపాటి కళ్యాణ్, కుర్రి వెంకన్న, అప్పికట్ల అశోక్, పంగా గోపి,చిలక పిచ్చయ్య,చిలక జానయ్య, వెంకటయ్య, జానకిరాములు, ప్రభు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ బెయిల్ కోసం లంచం అడిగిన ఎస్సై పై ఏసీబీ దాడి



జగిత్యాల, జూన్ 23 (తీన్మార్ న్యూస్): స్టేషన్ బెయిల్ కోసం లంచం అడిగిన ఓ ఎస్సై ఏసీబీ ఆఫీసర్ల రాకను గుర్తించి గోడ దూకి పరార్ అయ్యాడు. జగిత్యాల జిల్లా రాయికల్ పీఎస్ పరిధిలోని పెద్దవాగు నుంచి ఇటిక్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజేందర్‌రెడ్డికి చెందిన ట్రాక్టర్‌లో ఈ నెల 11న ఇసుక రవాణా చేస్తుండగా ఎస్సై అజయ్ పట్టుకున్నాడు. ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేశాడు. తర్వాత స్టేషన్ బెయిల్ తీసుకునేందుకు రాజేందర్‌రెడ్డి ఎస్సైని కలువగా రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అదే రోజు రూ.15 వేలు ఇచ్చి మిగతా డబ్బులు తర్వాత ఇచ్చేలా మాట్లాడుకున్నారు. పైసలు ఇవ్వాలని ఎస్సై అడగడంతో రాజేందర్‌రెడ్డి ఏసీబీ ఆఫీసర్లను సంప్రదించాడు. వారి సూచనతో శుక్రవారం రాత్రి రూ. 10 వేలు ఇస్తానని ఎస్సైకి చెప్పడంతో మధ్యవర్తి అయిన పుల్లూరి రాజుకు ఇవ్వాలని ఎస్సై సూచించాడు. దీంతో రాజేందర్‌రెడ్డి రాజుకు డబ్బులు ఇచ్చి ఇద్దరూ కలిసి రాత్రి 10 గంటలకు ఎస్సైని కలిసేందుకు పీఎస్‌కు వెళ్లారు. ఆయన లేకపోవడంతో డబ్బులు తెచ్చామని ఫోన్ చేసి చెప్పారు. జగిత్యాల వెళ్లి తన క్వార్టర్‌కు తిరిగి వచ్చిన ఎస్సైకి ఏసీబీ ఆఫీసర్ల వాహనాలు కనిపించడంతో అనుమానం వచ్చి వెంటనే తన ఇంటి గోడ దూకి పారిపోయాడు. రూ.10 వేలు తీసుకున్న రాజును పట్టుకొని కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి వివరించారు. పరారీలో ఉన్న ఎస్సై కోసం గాలిస్తున్నామని చెప్పారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత



### అందజేసిన శ్రీ వారి సేవకులు

గరిడేపల్లి జూన్ 23(తీన్మార్ న్యూస్): వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన శ్రీ వారి సేవకులు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర సౌమిక గత నెల 29 వ తేదీన గోపాలపురం దగ్గర యాక్సిడెంట్ కి గురై తన తండ్రిని, చెల్లిని కోల్పోయి తను నిమ్స్ హాస్పిటల్ లో ప్రాణప్రాయ స్థితిలో ఉంది అని తెలుసుకొని మనుసు చెలించిపోయి తన వైద్య ఖర్చుల నిమిత్తం శ్రీవారి సేవకులు సభ్యులు 16 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివాలయ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి మరియు శ్రీ వారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.


# నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు, జూన్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ షాక్ తో ఆవు మృతి



పెబ్బేరు, జూన్ 23 ( తీన్మార్ న్యూస్): విద్యుత్ అధికారులను రక్షణతో పది రోజుల క్రితం తెగిపడిన వైరును, గ్రామ సభలో సంబంధిత విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీలో టెన్షన్ వైర్ కు విద్యుత్ సరఫరా నిలిపి వేయకపోవడంతో గొల్ల రాముడికి చెందిన 70 వేల రూపాయల విలువగల గోవు కరెంట్ షాక్ తో చనిపోయిన సంఘటన మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. పది రోజుల క్రితం తెగిపడిన లో టెన్షన్ విద్యుత్ వైర్ సమీపంలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ పనులు నిమిత్తం రైతులు, అదే కాలిబాట వెంట నిత్యం పనుల నిమిత్తం తిరిగేవారు. సంబంధిత విద్యుత్ లైన్మెన్ దృష్టికి తీసుకువచ్చిన నిర్లక్ష్యంతో మూగజీవి ప్రాణాలు కోల్పోవడానికి కారణమైన విద్యుత్ సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పాలేరుకు మూడేళ్లలోపే...! ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

## త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్

## కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం: పాలేరు నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజి లను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన సిక్తా పట్నాయక్



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, జూన్ 23 ( తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు ఆదేశించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

# గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్: కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు న్యూస్ పేపర్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కలెక్టరేట్, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ లలో యోగా నిర్వహణ

జగిత్యాల, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక విరుపక్షీ గార్డన్ తోపాటు,అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా విరుపక్షీ గార్డన్ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిఎస్పీలు రఘు చందర్, రవీందర్ కుమార్,రంగా రెడ్డి పాల్గొని మాట్లాడారు

యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. పోలీసు శాఖ అనేది చురుకుదనానికి, శారీరక పటుత్వానికి పెట్టింది పేరు అని అన్నారు. యోగ వల్ల అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉ0డవచ్చని , పోలీసులు ఆరోగ్యము, చురుకుదనంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా వత్తిడి ని జయించి ఆరోగ్యంగా ఉండవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమలో డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్,రంగారెడ్డి, డిసిఆర్బీ, ఎస్బీ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ,సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,ఆర్ఐ లు జనీమియా,రామకృష్ణ, వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన సదస్సు

కోరుట్ల: తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల నివారణకు అవగాహన వారోత్సవాల్లో భాగంగా వృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం పై సీనియర్ సిటిజెన్ల,పెన్షనర్ల ,వివిద సంఘాల ప్రతినిధులకు రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయం సమావేశ మందిరంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సు లో వయోధికులపై వేధింపుల నివారణకు జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ముద్రించిన తల్లిదండ్రులు,వయో వృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం 2007 నియమావళి 2011 తో కూడిన అవగాహన కరపత్రాలు,స్టిక్కర్లను రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం నిరాదరణకు గురవుతున్న వయోధికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కొందరు కొడుకులు,కోడళ్లకు హరి ఆశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ కౌన్సెలింగ్ అధికారులు శివానందం,రాజ్ మోహన్,లక్ష్మీనారాయణ లు కౌన్సెలింగ్ తో పరిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ కు అండగా ఉంటూ ఆర్డీవోలకు ఫిర్యాదులు అందజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న సీనియర్ సిటీజేన్స్ సంఘాల,డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులైన 26 మందిని హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా టాస్కా మెమోంటోలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి జీ.రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్,సాబితలి, ఏన్నం గంగాధర్, అబ్దుల్ గఫార్, దర్శనాల ఆనంద్ ,రాజయ్య, యువజన జెఎసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి,కోరుట్ల డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 3 రోజులు వానలే... వానలు

హైదరాబాద్, తెలంగాణకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. రానున్న 3 రోజులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ నగరంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది.

ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీ, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, కొత్తపేట సరూర్ నగర్, చంపాపేట్, సైదాబాద్, మాదన్నపేట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.రాష్ట్రంలో రానున్న 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శనివారం.. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. ఆదివారం.. నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వెల్లడించారు. గంటకు 30 - 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. సోమవారం.. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.అటు, ఏపీలోని కొన్ని జిల్లాల్లోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తా, రాయలసీమల్లో అక్కడకక్కడ శుక్రవారం వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అల్లూరి జిల్లా, కాకినాడ, కోనసీమ, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. శనివారం.. శ్రీకాకుళం, విజయనగరం, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.

# 5 నెలలు..18 లక్షల ఉల్లంఘనలు

హైదరాబాద్, నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనల కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పోలీసులు ఎన్నిసార్లు చెప్పిన ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నారు వాహనదారులు. వివిధ కారణాల చేత పట్టుబడిన వాహనదారులు ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నా తమకేంటిలే అన్న ధీమాని వ్యక్తం చేస్తూ.. వాహనదారులు ప్రయాణిస్తున్నారు. అడుగడుగునా ట్రాఫిక్ చెకింగ్ పాయింట్స్ ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ.. రూల్స్?ను అతిక్రమిస్తూ ప్రయాణం చేస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నగరంలో పెరిగిపోవడంతో.. ఐదు నెలల్లోనే 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. హెల్మెట్ ధరించరు రాంగ్ రూట్లో వెళ్తూ ఉంటారు సీసీ కెమెరాలు ఉన్నా వాటి కళ్ళు కప్పి నెంబర్ ప్లేట్లను సైతం కనపడుండకుండా మాస్కులతో.. చున్నీలతో కవర్ చేస్తారు. ఎన్ని సమావేశాలు, సదస్సులు నిర్వహించినా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు వాహనదారులు. ఈ ఏడాది వ్యవధిలోని ఏకంగా 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. నగరంలో చాలా ప్రాంతాల్లో యూటర్న్ ఎక్కువగా దూరంగా ఉండడంతో.. రాంగ్ రూట్లోకి వెళ్లి ప్రాణాలను కోల్పోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, మైనర్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్లు లేకపోవడం, రాంగ్ పార్కింగ్ ఈ విధంగా ఎన్నో కేసులను నమోదు చేస్తున్నారు పోలీసులు. అయినప్పటికీ ఏమాత్రం చలనం లేకుండా తమ ఇష్టానుసారంగా వెళుతూ ఉన్నారు. వాహనదారులు అయితే 2023లో 9,40, 670 కేసులు హెల్మెట్ లేని వారిపై కేసులను నమోదు చేయగా 2024లో 11,46,698 కేసులను నమోదు చేశారు. ఈ విధంగా 2023లో 14,27,933 కేసులు నమోదు కాగా ఈ ఐదు నెలల్లో 18 లక్షలకు పైగా కేసులను నమోదు చేశారు ట్రాఫిక్ పోలీసులు. దీనిని బట్టి చూస్తే ఈ రూల్స్?ను మరింత కఠినతరం చేసి ట్రాఫిక్ ఉల్లంఘనలను అతిక్రమించకుండా చర్యలు తీసుకోవాలి అని కొంతమంది వాహనదారులు తెలియజేస్తున్నారు.

నగరంలో గంజాయి చాక్లెట్లు

గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్మడం ట్రెండింగ్‌గా మారింది. ఆశా చాక్లెట్, న్యూట్రిన్ చాక్లెట్, క్యాడ్‌బరీ చాక్లెట్‌లాగే గంజాయి చాక్లెట్ కూడా మార్కెట్‌లో ఈ మధ్య కనిపిస్తుంది. గంజాయితో తయారైన మాయదారి చాక్లెట్ ముక్కలివి. చాక్లెట్టే కదా అని ఓపెన్ చేస్తే? లోపల నల్లటి పదార్థం.. గుప్పుమన్న గంజాయి వాసన. ఒక్కో చాక్లెట్ ధర మినిమమ్ 15 రూపాయలు. మాగ్జిమమ్ 30 రూపాయలు. మొదట్లో ఫ్రీగానే ఇచ్చి తియ్యటి మాటలతో చిన్నపిల్లల్ని మచ్చిక చేసుకుంటారు.. వాళ్లు కొద్దికొద్దిగా బానిసలుగా మారాక.. పైసలిస్తేనే చాక్లెట్లంటూ కౌంటర్లు తెరుస్తారు. మత్తు చాక్లెట్లు తయారుచెయ్యడం, తెలిసిన వాళ్లకి మాత్రమే అమ్మడం, స్కూల్స్, కాలేజీల దగ్గర పాన్ డబ్బాలే అడ్డాలుగా చిన్నపిల్లలే టార్గెట్‌గా అమ్మకాలు జరపడం.. ఇలా కల్చర్ ఇప్పుడు గుబులు రేపుతోంది. ఉత్తర్‌ప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రతి శనివారం జరిగే పార్టీలపై ఎక్సైజ్ పోలీసులతో కలిసి డ్రగ్ టాస్క్‌ఫోర్స్ బలగాలు సోదాలు నిర్వహిస్తుంటాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి బైక్‌పై గంజాయి చాక్లెట్స్ తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.7 లక్షలు విలువైన 1.65 కిలోల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు..

# డిఫాల్ట్ మిల్లర్లకే పెద్దపీట...

హైదరాబాద్: రాష్ట్రంలో మిల్లర్లకు ప్రతి సీజన్‌లో ప్ర భుత్వం సిఎంఆర్ కింద ఇచ్చే ధాన్యాన్ని తిరిగి ఇవ్వకుండా రూ. వేల కోట్లు ఎగవేసే దందాలో మిల్లర్ల అసోసియేషన్ పెద్దల ముసుగులోని గద్దలే ప్రధాన పాత్ర వహిస్తున్నారని తెలుస్తోంది. ఎప్పటి మాదిరినే ఈ సీజన్‌లో ప్రభుత్వానికి మిల్లర్లు ఇవ్వాల్సిన 35లక్షల టన్నుల ధాన్యం మొత్తం పక్కదారి పట్టడానికి మిల్లర్ల ముసుగులోని ఒక డాన్ కీలక పాత్ర పోషించినట్లు ఆ వర్గాల ద్వారా తెలిసింది. దాదాపు రూ. 7 వేల కోట్ల విలువ చేసే 33 లక్షల టన్ను ల ప్రభుత్వ ధాన్యం మాయం కావడానికి డాన్ తెర వెనుక ఆశీస్సులే కారణమని తెలుస్తున్నది. హైదరాబాద్ కేంద్రంగా ఈ డాన్ జిల్లాల వారీగా అక్రమ మిల్లర్ల దగ్గర నుంచి కోట్లు వసూలు చేసి అధికారులకు, నేతల కు లక్షలు ఎర వేసి ప్రభుత్వానికి ప్రతి ఏటా సిఎంఆర్ ధాన్యాన్ని మా యం చేసే తతంగాన్ని వి జయవంతంగా నడిపిస్తున్నారు.ప్రభుత్వ ధాన్యంతో వేల కోట్ల వ్యా పారం చేసి వందల కోట్లు ఆర్జించే అక్రమ మిల్లర్లు జిల్లా స్థాయిలో అ ధికారులకు కార్లు, బంగారం, వజ్రాలు ఎర వే యడంతో వారు కఠిన చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాల స్థా యిలో సిఎంఆర్ ధాన్యం ఎగవేత ప్రతియేటా షరా మామూలుగా మా రి ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వచ్చినా రాష్ట్ర పౌర సరఫరాల శా ఖ కూడా కొరడా ఝుళిపించక పోవడంతో ధాన్యం ఎగవేత అడ్డూఅదుపూ లేకుండా సాగుతోంది. రాష్ట్ర స్థాయిలోని అధికారులను, కీలక రాజకీయ నేతలను కూడా మిల్లర్ల ముసుగులోని డాన్ ప్రభావితం చేస్తున్నారు. ఇదంతా తెలియక ప్రభుత్వం నెత్తీనోరూ బాదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారంలో ఎవరు ఉన్నా వారిని బుట్టలో వేసుకొని సిఎంఆర్ ఎగవేతను విజయవంతంగా నడిపించడంలో ఆ డాన్ కృతకృత్యులవుతున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు.ఈ దళారీ గద్ద అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను, నేతలను డబ్బు సంచులతో ప్రభావితం చేసి మిల్లర్లు డిఫాల్ట్‌గా మారే పరిస్థితిని కల్పిస్తున్నారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్లు, డిఎస్ఒ లు, కొందరు నేతలు ఈ విషపు దందాలో తెలియకుండానే పాత్రధారులు అవుతున్నారు. రాష్ట్ర స్థాయిలో పౌర సరఫరాల శాఖ కార్యాలయాన్ని భ్రష్టు పట్టడానికి ఈ పెద్ద గద్దనే ప్రధాన కారణమని చెబుతున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో 35 లక్షల టన్నుల ధాన్యానికి రెండు లక్షల టన్నుల ధాన్యమే రికవరీ కావడం దాదాపు 7 వేల కోట్ల ధాన్యాన్ని మిల్లర్లు పక్క దారి పట్టించడానికి కూడా ఈ గద్దనే కారణమని చెబుతున్నారు. రాష్ట్రంలో అధికార, విపక్షాల మధ్య బియ్యం వార్ జరుగుతున్న నేపథ్యంలో అసలు ఈ దందా వెనక సూత్రధారులు, పాత్రధారులను ప్రభుత్వం వదిలి వేస్తున్నది. నల్లగొండ జిల్లా సూర్యాపేట మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య ఒకరే ఈ సీజన్‌లో రూ. 100 కోట్ల ధాన్యాన్ని మాయం చేశారుకానీ ఇదే అధ్యక్షుడు గతంలో వివిధ పేర్ల మీద రూ. 236 కోట్ల దాకా ధాన్యం ప్రభుత్వానికి తిరిగి అప్పగించే విషయంలో డిఫాల్ట్ అయ్యారు. అయినా ఇతనికే పదేపదే సిఎంఆర్ ధాన్యం అప్పగింత వెనక జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా జరిగిన డబ్బు సంచుల బాగోతమే కీలక పాత్ర కనిపిస్తున్నది. సూర్యాపేట జిల్లాలో కోదాడకు చెందిన ఓ అక్రమ మిల్లర్ రూ. 35 లక్షల విలువ చేసే ఇన్నోవాను జిల్లా స్థాయి అధికారికి గిఫ్ట్‌గా ఇచ్చారంటే ఈ దందాలో ముడుపుల పాత్ర ఎలా ఉందో తెలియజెప్పుతున్నది. ఈ సీజన్‌లో కొత్త ప్రభుత్వం టెండర్ల విషయంలో విఫలం కావడానికి రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల ఉదాసీనత, బియ్యం మాఫియా తెర వెనక పాత్ర కీలకంగా ఉంది. ఈ సీజన్‌లో 33 లక్షల టన్నుల సిఎంఆర్ ధాన్యాన్ని ఎగ్గొట్టిన మిల్లర్ల వివరాలు బయటకు రావడం లేదు. దాదాపు ఏడు వేల కోట్ల విలువచేసే ధాన్యం వివిధ జిల్లాల్లో పక్కదారి పట్టింది. మిల్లర్లు అక్రమంగా సిఎంఆర్ కేటాయింపులు పొంది ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండా కొందరు, చేసి కొందరు మార్కెట్‌లో అమ్మి సొమ్ము చేసుకొని ప్రభు త్వానికి పంగనామాలు పెట్టారు.ఈ సీజన్‌లో సిఎంఆర్ కేటాయింపుల ఆధారంగా వివరాలు తీసుకొని జిల్లాలవారీగా ప్రభుత్వానికి ధాన్యం అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటే మొత్తం సూత్రధారులు బయటికి వచ్చే అవకాశం ఉంది. పక్కదారి పట్టడం ఇప్పటి విషయం కాదు. ఇది గడచిన కొన్నేళ్ళుగా కొనసాగుతూనే ఉన్నది. ధాన్యం అప్పగించని మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల విషయంలో మిల్లర్ల అసోసియేషన్ పెద్దలే ఆమ్యామ్యాలతో ప్రభుత్వానికి పంగనామం పెట్టిస్తున్నారు. కనీసం ఐదు కోట్ల రూపాయల విలువ చేసే మిల్లు ఇంకా చెప్పాలంటే బాయిలర్ లేని మిల్లులకు కూడా రూ. 50 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని కేటాయించడం మూలంగానే ప్రతి ఏడాది ధాన్యం గోల్ మాల్ జరుగుతున్నది. ప్రభుత్వం వేల కోట్లు నష్టపోతుంటే ఆ మేరకు అక్రమ మిల్లర్లు కోట్లకు పడగలెత్తుతున్నారు. వారికి హైదరాబాదు నుంచి ఆశీస్సులు అందిస్తున్న గద్దలు వంద రూపాయలు అక్రమ మిల్లర్ల నుంచి తీసుకుంటే పది రూపాయలు అధికారులకు, నేతలకు విదిలిస్తూ ధాన్యం కుంభకోణాన్ని 'యథా రాజా తథా ప్రజ'లా కొనసాగిస్తున్నారు.వేల కోట్ల రూపాయల ధాన్యాన్ని మిల్లర్లకు సిఎంఆర్ రూపంలో అప్పగించే విషయంలో పారదర్శకత లేదు. స్పష్టమైన విధానపర నిర్ణయం లేకపోవడంతోనే మిల్లర్ల అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. సిఎంఆర్ ధాన్యాన్ని కేటాయించడానికి స్పష్టమైన మార్గదర్శక సూత్రాలు రూపొందించాలి. ముఖ్యంగా మిల్లుల కెపాసిటిని క్షేత్రంలో నిర్ధారించాలి. అవసరమైతే ఆ మిల్లు కరంటు సామర్థ్యాన్ని తెలుసుకోవాలి. మిల్లర్ల క్రెడిబులిటీని కూడా జిల్లా స్థాయి అధికారులు నిర్ధారించుకోవాలి. ఆ తర్వాతే వారికి అర్హత, సామర్థం ప్రకారం ధాన్యం అప్పగించాలి. కాని ఇక్కడ స్పష్టమైన పాలనాపరమైన విధాన నిర్ణయం లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని అసోసియేషన్ ముసుగులోని గద్దలు బియ్యం దందాను అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు.

# వాహనాలు ఇలా.. పనులు ఎలా?

కరీంనగర్ :స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సత్తా చాటుతున్న కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల నిర్వహణలో డీలా పడుతోంది. పరిశుభ్రతలో పోటీ పడిన బల్దియా ప్రస్తుతం వెనుకబడే పరిస్థితి వచ్చింది. కార్మికులతో తప్ప యంత్రాలతో పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. నగరంలోని 60 డివిజన్ల నుంచి చెత్త సేకరణ మొదలుకొని, నిల్వ చేసిన చెత్తతో పాటు మురుగునీటి కాల్వల ద్వారా వచ్చిన పూడికను డంపింగ్‌యార్డుకు తరలిస్తారు. వీటికి ట్రాక్టర్లు అవసరం. తారు రోడ్లను ఊడ్చేందుకు వినియోగిస్తున్న స్వీపింగ్ మిషన్లు సైతం పాడయ్యాయి. ప్రతిరోజు తారు రోడ్లను ఊడ్చేందుకు ఊడ్చే యంత్రాలను వినియోగిస్తున్నారు. వీటికి తరుచుగా బ్రష్‌లు అరిగిపోవడం, హైడ్రాలిక్ పరికరాలు చెడిపోతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికి తాత్కాలికంగా మరమ్మతులు చేసుకొని వీటిని రోడ్లపై ఊడుస్తున్నారు. ఒక్కో రహదారిని రెండుసార్లు ఊడిస్తే తప్ప శుభ్రం కావడం లేదు. బ్రష్‌లు సరిగా లేకపోవడంతో ఊడిచే సమయంలో విపరీతమైన దుమ్ములేస్తోంది. వీటికి రెండేళ్ల నుంచి సర్వీసింగ్ చేయించలేదు. డంపింగ్‌యార్డులో ఎక్సలేటర్, పొక్లెయిన్, బుల్డోజర్, బ్లేడ్ డోజర్ వాహనాలు ఉండగా ఆయిల్ మార్చి బకెట్ పళ్లు బిగించాలి. గేర్ బాక్స్, డైనమా మార్చాలి. బ్లేడ్ ట్రాక్టర్‌కు ముందు, వెనకాల టైర్లు అరిగిపోయాయి. జెట్టింగ్ మిషన్‌కు 30 మీటర్ల స్ప్రింగ్ పైపు, జెట్ నౌజల్ అవసరం. స్వచ్ఛ ఆటోలకు టైర్లు, ఆయిల్ మార్చడం, హైడ్రాలిక్ ఆయిల్, సర్వీసింగ్, కమాన్ పట్టీలు చెడిపోయాయి. ఫాగింగ్ మిషన్లలన్నింటికీ చిన్న, చిన్న సాంకేతిక సమస్యలు ఉన్నాయి. కంప్యాక్టర్ వాహనాల్లో టైర్లు అవసరం. వెల్డింగ్ చేయాల్సి ఉంది. డంపన్‌ప్లేసర్ మిషన్లకు కీపింగ్ వర్క్స్, ఫోర్ వీలర్ ఆటో సర్వీసింగ్, ఆయిల్ మార్పిడి



చేయాలి. స్వీపింగ్ మిషన్లకు సైడ్, మధ్యలోని బ్రష్‌లు అరిగి పోయాయి. హైడ్రాలిక్ విధానం పని చేయడం లేదు. మోటార్లు రిపేర్ చేయించాల్సి ఉండగా సైడ్ రబ్బర్లు వేయించాలి.చెత్త తరలింపునకు ఆటంకాలు పారిశుధ్య పనులకు సంబంధించిన వాహనాలు మొరాయిస్తున్నాయి. ట్రాక్టర్లు అయితే ఎక్కడ ఆగిపోతాయో తెలియని గందరగోళం నెలకొంది. ట్రాక్టర్‌కు ఉండే డబ్బా (ట్రాలీలు) ఎక్కడికక్కడే ఊడిపోతుంది. తాళ్లతో కట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు. వీటికి వెల్డింగ్ అవసరం. సెల్ఫ్ మోటార్లు, టైర్లు, బ్యాటరీలు, ఇంజిన్ రిపేర్, వైరింగ్ పనులు చేయకపోవడంతో కార్మికులు నానావస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల రెండు డివిజన్లకు ఒక ట్రాక్టర్ ఉండగా అదీ కూడా సక్రమంగా రాకపోవడంతో చెత్త పేరుకుపోతోంది.

# మభ్య పెట్టె గుణం, అసత్యాలు మాట్లాడే లక్షణం ఐఎన్టీయూసీ

గోదావరిఖని: మభ్యపెట్టే గుణం. అసత్యాలు మాట్లాడే లక్షణం ఐఎన్టియుసికే ఉన్నదని. సింగరేణి కాలరీస్ వర్కర్స్.యూనియన్. ఏఐటియుసి. ఆర్డీఓన్ బ్రాంచ్ కార్యదర్శి ఆ రెల్లి పోశం. సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్.ఉపాధ్యక్షుడు మదన మహేష్. లు పేర్కొన్నారు. సింగరేణి లో గత పదేళ్లుగా గుర్తింపు సంఘంగా లేకున్నా పోరాడుతున్నది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాత్రమేనని పత్తా లేకుండా పోయింది ఐఎన్టియుసి అని అధికారం ఉంటే, ప్రభుత్వము ఉంటేనే పలికేది ఐఎన్టియుసి అని, ఈసారి గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏఐటీయూసీ డిపెండెంట్ ల వయస్సు నిబంధన సడలింపు గురించి పోరాడి,ఒత్తిడి చేసి యాజమాన్యంతో, ప్రభుత్వంతోనూ సంప్రదించింది ఏఐటియుసి మాత్రమేనని, గుర్తింపు సంఘం ఏఐటీయుసి కృషి తో కంపెనీ సర్కులర్ అధికారికంగా ఏఐటీయుసి కి అందజేసిందని వారు తెలిపారు. ఒకసారి ఐఎన్టీయూసీ కూడా గుర్తింపు సంఘం గా ఉంది కదా,మరి అప్పుడు మీరెందుకు ఈ ఖుడిమాండ్ సాధించలేదు? కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు. మాయూనియన్.గౌరవాధ్యక్షులుగా తప్పనిసరిగా యాజమాన్యంతో సమావేశం అవుతారు, సమస్యలు చర్చిస్తారు, తదుపరి ఫ్లోర్ లీడర్ గా అసెంబ్లీ లోను మాట్లాడతారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులుగా వారి స్థాయిల్లో సింగరేణి అభివృద్ధి కోసం ప్రభుత్వము నుండి రావలసిన నిధుల కోసం కచ్చితంగా మాట్లాడవచ్చు,ఐతే ఎన్నికైన కార్మిక సంఘానికి ట్రేడ్ యూనియన్ విధానాల పరంగా చట్టబద్ధత మరియు పిట్ స్థాయి నుండి కార్పొరేట్ వరకు చర్చలు సంప్రదింపులు ఒప్పందాలు చేసుకునే హక్కు ఉంటుంది.రోజువారీగా కార్మికుల మధ్యన ఎన్నో కార్యక్రమాలుఉంటాయి.వీటిల్లో కల్పించుకోవడం, సింగరేణి నిధులను మళ్లించడం, ఆర్థికంగా కంపెనీని దోపిడీ చేయడమే రాజకీయ జోక్యం అవుతుందని వారు పేర్కొన్నారు. ఆ విధంగా జరగకూడదనేది మా అభిప్రాయం. ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియుసి తమ పరిధిలో తాముండాలని వారు సూచించారు. వందలాది కార్మికుల ముందు ద్వార సమావేశాల్లో అబద్ధాలు చెప్పే అలవాటు ఏఐటీయూసీ కి లేదని వాస్తవాలు కార్మికులకు వివరించేందుకు జనక్ ప్రసాదు నే కాదు అవసరమైతే ఎవరినైనా విమర్శించే అర్హత, బాధ్యత మా ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్.కి ఉందని వారు ప్రకటించారు. ఐఎన్టీయుసి నాయకులు సదానందముకు సగమే తెలుసునని,ఊరికే విమర్శ కోసం విమర్శ చేసి అబాసు పాలు కాకూడదని ఆయనకు వారు సలహా ఇచ్చారు. కార్మిక వర్గ హక్కుల కోసం, సంస్థ రక్షణ కోసం పాటు పడే ఏఐటియుసి నాయకుల పై అనవసరంగా విమర్శలు చేస్తేనే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని వారన్నారు.

# భూముల ధరల పెంపుదలపై మథనం

హైదరాబాద్, తెలంగాణలో పదేళ్ల అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో 400కుపైగా హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా.. ఆరు గ్యారంటీలు అమలు కాలేదు. మరోవైపు మేనిఫెస్టోలోని హామీలు అమలు చేయాల్సిన అవసరం ఉంది.

లోక్‌సభ ఎన్నికలు కూడా ముగియడంతో సీఎం రేవంత్‌రెడ్డి హామీల అమలుపై దృష్టిపెట్టారు.ప్రస్తుతం రేవంత్‌రెడ్డి రుణమాఫీకి సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. ఇందుకు అవసరమైన నిధులు సమీకరణపై దృష్టిపెట్టారు. రుణమాఫీ అర్హులను గుర్తించేందుకు కండీషన్లు పెట్టారు. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణ రేవంత్‌కు సవాల్‌గా మారింది.శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్న ఆయా శాఖల నుంచి రావాల్సిన బకాయిలు సమీకరిస్తున్నారు. ఈ క్రమంలో భూముల విలువ పెంపుపైనా దృష్టి పెట్టారు. భూముల విలువ పెంచడం ద్వారా రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఖజానాకు వచ్చే ఆదాయంలో మద్యం మొదటి స్థానంలో ఉండగా, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం తర్వాతి స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలోనే భూముల విలువ పెంచాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. తద్వారా భారీగా ఖజానాకు నిధులు వస్తాయని అంచనా వేస్తోంది.భూముల విలువ పెంపు విషయంలోనూ రేవంత్‌రెడ్డి జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏపీలో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి మూడు నాలుగుసార్లు భూముల విలువలు సవరించారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది కానీ, సామాన్యులకు ఎలాంటి లబ్ధి కలుగలేదు. దీంతోపాటు ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్ అమలు కూడా మొన్నటి ఎన్నికల్లో జగన్ ఓటమికి కారణమయ్యాయి.భూముల విలువ పెంపు అంటే .. డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోనే పెంచాలి. డిమాండ్ లేని ప్రాంతాల్లో భూముల విలువ పెంచితే అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. ఇందుకు జగన్ చేసిన ప్రయోగమే నిదర్శనమంటున్నారు. జూన్ 15 లేదా 18న నిర్వహించే కేబినెట్ మీటింగ్‌లో భూముల విలువలు సవరించే అవకాశం ఉందని తెలుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆగని చెరువుల ఆక్రమణలు

రంగారెడ్డి: హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. రోజురోజుకీ భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం దూసుకెళ్తోంది. ఈ క్రమంలో కబ్జాలు కూడా విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రభుత్వ భూములు మాయం అవుతున్నాయి. చెరువులు సైతం కనిపించకుండాపోతున్నాయి. కాలువలను కబ్జా చేసి, చెరువులను మాయం చేసి పెద్దపెద్ద నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఎన్నో వివాదాలు నెలకొన్నాయి. వాటిలో ఎర్రకుంట చెరువు ఒకటి.బాచుపల్లిలోని సర్వే నెంబర్ 134లో ఉంటుంది ఎర్రకుంట చెరువు(లేక్ ఐడీ: 2800/ఈ/17). అయితే, ఇక్కడ మూడు నిర్మాణాలకి హెచ్‌ఎండీఏ, రెవెన్యూ అధికారుల నుంచి పర్మిషన్ రావడం వివాదాస్పదమైంది. చాలా రోజులుగా దీనిపై స్థానిక బీజేపీ నేతలు పోరాడుతున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 18న సర్వే జరిగింది. డీఐ సర్వేయర్ గంగాధర్, ఏడీ శ్రీనివాస్, బాచుపల్లి ఎంఆర్ఓ రిపోర్ట్ రెడీ చేశారు. అందులో ప్రభుత్వ భూమి కబ్జా కాలేదని, అది ప్రవేట్ భూమేనని పేర్కొన్నారు. దీన్నిబట్టి ఎర్రకుంట చెరువు మొత్తాన్ని ప్రైవేట్ వ్యక్తుల చేతులకి అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని బీజేపీ నేతలు మండిపడుతున్నారు.డీఐ సర్వేయర్ గంగాధర్, ఏడీ శ్రీనివాస్ తీరుపై ముందు నుంచి అనుమానాలు ఉన్నాయి. ఒక్కో కో ఆర్డినేట్‌ను దాదాపు 9 మీటర్ల మేర జరిపి కార్పొరేటర్, కొందరు బిల్డర్లకు లబ్ది చేకూర్చేలా సర్వే చేశారని అంటున్నారు. మార్చి 11 తేదీన సర్వేలో చెరువు స్థలం 3 ఎకరాలు వస్తే, 18వ తేదీ చూపించిన హద్దుల తర్వాత 2.19 ఎకరాలు మాత్రమే వచ్చిందని ఇదెలా సాధ్యమని ప్రశ్నించారు. చెరువు స్థలం ఎందుకు తగ్గింది? ఎలా తగ్గిందని అడుగుతున్నారు బీజేపీ నేతలు. ఎర్రకుంటలోని ఆక్రమణలు తొలగించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తప్పుల తడకగా సర్వే నిర్వహించారని ఆరోపించారు.ఎర్రకుంట చెరువును క్రమించి తప్పుడు పత్రాలలో అనుమతులు పొంది ధ్వంసం చేశారని, సరైన సర్వే చేసి కాపాడాలని డిమాండ్ చేశారు బీజేపీ నేతలు. కలెక్టర్‌కు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తే ఇప్పటికి గానీ సర్వేకు రాలేదని, తీరా సర్వే చేసి మూడు ఎకరాల ఎర్రకుంట చెరువు ప్రభుత్వ భూమి కాదని ప్రైవేట్‌దని రిపోర్ట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విధంగా సర్వే రిపోర్ట్ ఇవ్వడం వెనుక కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సర్వేయర్లు దాదాపు రెండు కోట్ల ముడుపులు దండుకొని ఆక్రమణదారులకు అనుకూలంగా సర్వే రిపోర్ట్ తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్, హెచ్‌ఎండీఏ అధికారులు అక్రమ అనుమతులు, తప్పుడు సర్వే రిపోర్ట్‌పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. డీఐ సర్వేయర్ గంగాధర్, ఏడీ సర్వేయర్ శ్రీనివాస్‌ను తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరిపి, ఎర్రకుంట చెరువులో అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని, లేకపోతే అక్కడ టెంటు వేసి నిరాహార దీక్షకు దిగుతామని బీజేపీ నాయకులు, కార్పొరేషన్ సెక్రెటరీ అరుణ్ రావు, మీడియా సెల్ కో కన్వీనర్ ఉదయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్ సీనియర్ నాయకులు ఎల్లస్వామి, కాలనీవాసులు తదితరులు హెచ్చరించారు. గత తొమ్మిది సంవత్సరాల్లో బీఆర్ఎస్ నేతలు కబ్జాలకు సహకరించి, అనుమతులు ఇప్పించి ఇప్పుడు చెరువులు కాపాడాలని ఎమ్మెల్యే వివేకానంద చిలుక పలుకులు పలుకుతున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఎర్రకుంటను కాపాడాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి దీనిపై దృష్టి సారించాలని కోరారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వటం న చట్ట రీత్యా నేరం

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగినదని తల్లిదండ్రులు,వాహన యజమానులు మైనర్ పిల్లలకు వాహనంవాహనాలు ఇవ్వటం, నడపమని ప్రోత్సహించటం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మైనర్ డ్రైవింగ్ పై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 361 వాహనాలు సీజ్ చేసి వాహనాలు నడుపుతు పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని, దానితో తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారని,

తల్లిదండ్రులకు, వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పిల్లలు వాహనాల విషయంలో కావాలని తల్లిదండ్రులని బెదిరించిన, తెలియకుండా తీసుకెళ్లిన పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని, అట్టి యువత భవిష్యత్ కాపాడే బాధ్యత మన అందరిపై ఉన్నదని, జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించి, గంజాయి, మత్తు పధార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ సదన్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాటు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

సిద్దిపేట: సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణ కు సంభందించి డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లైయింట్ స్క్వార్డు, ఐడెంటిఫికేషన్ ఆపిసర్లతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేడ్-2 పరీక్ష ఈనెల 24 నుండి 29వ తేది వరకు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ పరీక్ష జూన్ 30వ తేదీ నుండి జూలై 4వ తేది వరకు పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ ఎక్సమ్ రోజు రెండు సెక్షన్లవారిగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మధ్యాహ్నం 2:30 నిమిషాల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహణ జరుగుతుంది.

జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ 3296 మంది డివిజనల్ అకౌంట్ ఆపిసర్ 1250 మంది అభ్యర్థులు 2సెంటర్ లలో పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆపిసర్ మరియు మరియు డివిజినల్ అకౌంట్ ఆపిసర్ పరీక్షలకు జిల్లాలో గల 2 సెంటర్ లలో అన్ని ఏర్పాట్లు చెయ్యాలి. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావునా ప్రతి కంప్యూటర్ లో ఒక రోజు ముందు మాక్ టేస్ట్ నిర్వహించాలి. సెంటర్లలో సిసి కెమెరాల పిట్టింగ్, సరిపడా ఫర్నిచర్, టాయ్ లెట్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ ఇలా ప్రతిది చెక్ చెయ్యాలి. పవర్ కట్ లేకుండా జూన్ 23 నుండి జూలై 4వరకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అదికారులకు తెలిపారు. కంప్యూటర్ లో పరీక్ష కావునా అనుకొని విపత్తులు ఎదురైన పవర్ కట్ కాకుండా జనరేటర్ల ఏర్పాటు తప్పనిసరి ఉండాలి. అభ్యర్థులు ఉదయం 8:30నుండి 9:30 మధ్యాహ్నం 1:00నుండి 2గంటల మధ్య పూర్తిగా చేక్ చేశాకే సెంటర్ లోపలకి అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ మొబైల్ ఫోన్స్, నార్మల్ గడియారాలు, బంగారు ఆభరణాలు మరి ఇతర ఎలాంటి వస్తువులు లోపలికి అనుమతించబడవు. అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుండి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని రిసెంట్ పాస్ - ఫోటో అతికించాలి.

అభ్యర్థులకు సకాలంలో ఎగ్జామ్స్ సెంటర్ కు చేరే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు, సెంటర్లలో హెల్త్ డెస్క్ తో పాటు ఆశా ఎఎన్ఎం ను ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అధికారులకు తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్ల చుట్టూ 144 సెక్షన్ అమలు చేసి చుట్టూ జిరాక్స్ సెంటర్లు మూసివేసేల చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ సుభాష్ చంద్రబోస్, ఆయా సెంటర్ కళాశాల ప్రిన్సిపల్లు విపి రాజు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని మీడియాలు వచ్చినా పత్రికా సామ్రాజ్యానికి ఎదురు లేదు

## మంచి సమాజాన్ని నిర్మించడానికి జర్నలిస్టులు పాటుపడాలి

## జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికే నష్టం

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం: సమాజంలో టీవీలు, సోషల్ మీడియా లాంటివి ఎన్ని వచ్చినా కూడా పత్రికా సామ్రాజ్యానికి ఎదురులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. సమాజంలో ఎన్ని ఆటుపోట్లు, నిర్బంధాలు ఎదురైనా ధైర్యం, నిబద్ధత, నిజాయితీతో పని చేస్తే తప్ప ఈ సమాజంలో మొనగాడ లేరని ఆయన అన్నారు. జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిదని అన్నారు. అన్నింటికీ ఎదుటి పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వలాభం కోసం, స్వార్థం కోసం ఈ వృత్తినే దుర్వినియోగం చేయొద్దని సూచించారు. గౌరవం పెంచుకునేలా పనిచేయాలని అన్నారు. బాగా ఎదిగిన వారిని చూసి కురుకులు పరుగులు తీస్తూ, కంగారుపడుతూ ఉండవద్దని, వారిపట్ల అసూయ పడవద్దని అన్నారు. జర్నలిస్టులో నిర్వహించే పాత్ర బృహత్తరమైనదని అన్నారు. ఒక డాక్టర్ తప్పు చేస్తే రోగి మరణిస్తారని, ఒక ఇంజనీర్ తప్పు చేస్తే ప్రాజెక్టు దెబ్బతింటుందని, జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికి నష్టం కలుగుతుందని అన్నారు. ప్రజలను చైతన్య పరిచే శక్తి జర్నలిస్టులకే ఉందని పేర్కొన్నారు. పత్రిక యాజమాన్యాలు, మీడియా యాజమాన్యాల నుంచి తమకు కొత్త ఇల్లు ఉన్నా కూడా సమాజ పితాని దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయలన్నారు. జర్నలిస్టులకు నైతికత, నిబద్ధత, స్వీయ నియంత్రణ కలిగి ఉండాలన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో పత్రికలదే కీలకపాత్ర అని, పత్రికల్లో వచ్చే వార్తలు కథనాలను చూసే ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ఇప్పుడు పత్రిక, మీడియా రంగం సాంకేతికను అందిపుచ్చుకుందన్నారు. ఒకప్పుడు పత్రికలు, ఆ తరువాత టీవీలు, ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారము నమ్మదగినది కాదని, టీవీలు చూస్తున్నారని, ఆ సమాచారం నిజామా, కాదా అని పూర్తిగా నిర్ధారించుకునేందుకు తెల్లవారి పత్రికలను చదువుతున్నారని అన్నారు. పత్రిక సామ్రాజ్యానికి ఎదురులేదని అన్నారు. ఇక్కడ ఏ సంఘటన జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా వచ్చినా ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తారని అన్నారు. ఆయా కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా తామే కవర్ చేయాలనే తపనతో, పోలీసులు తమను నెట్టివేసినా చొచ్చుకుని వెళ్లి వార్తలను కవర్ చేస్తారని అన్నారు. మీ శ్రమ వృధాగా పోదని ఆయన అన్నారు. మీకున్న పాదన తను మర్చిపోకుండా ఒత్తిళ్ళకు గుడి కాకుండా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు సెక్రటరీ జనరల్, మాజీ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి, కె విరహత్ అలీ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలు రావాలి


హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్ఫూర్తివంతమైన ఫలితాలు ఇస్తున్నారని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ ను తార్నాక డివిజన్ లోని జమా ఈ ఉస్మానియా ఓయూ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పంపిణీ చేసారు. శ్రీలత మాట్లాడుతూ పాఠశాలలో శానిటేషన్ మరియు టాయిలెట్ పరిశుభ్రత కోసం జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులతో ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ విద్యార్థులకు చదువుకోవడానికి మంచి వాతావరణం కలిగేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే ఈరోజు వివిధ రంగాల్లో గొప్ప స్థాయిలో ఉంటూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కూడా బంగారు భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఓయూ పరిధిలో ఉన్న తొమ్మిది బస్తిల్లో నివసిస్తున్న ఇంకా మరేంతో మంది పేద విద్యార్థులకు ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యనందిచాలని, మెరుగైన ఫలితాలు రావాలని కోరారు.

# వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## పని ప్రదేశాల్లో వలస కార్మికులకు కనీస వసతుల కల్పన

## ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికుల పిల్లల ఆడిట్ నిర్వహణ




పెద్దపల్లి ప్రతినిధి: జిల్లాలోని వివిధ వాణిజ్య వ్యాపార రంగాలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలను తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఇటుక బట్టీలు, హోటల్స్, ఇతర వాణిజ్య వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో చిన్నపిల్లలను పనిలో చేర్చుకోవడానికి వీలులేదని, బాలకార్మిక నిరోధ చట్టాన్ని వాణిజ్య వ్యాపార ప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. మన జిల్లాలో ఉన్న అన్ని ఇటుక బట్టిలను తనిఖీ చేసి వలస కార్మికుల పిల్లలకు సంబంధించి ఏజ్ గ్రూప్ వారీగా ఆడిట్ నిర్వహించి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలస కార్మికుల పిల్లలను వెంటనే సమీపంలో గల అంగన్వాడీ కేంద్రం లేదా ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస కార్మికుల పిల్లల పూర్తి బాధ్యత సదరు యాజమాన్యాలు తీసుకోవాలని, మన రాష్ట్రంలో ఉన్నంతవరకు వారికి పౌష్టికాహారం అందించడం, మంచి విద్య అందించడం మన బాధ్యతని, దీనిని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పని ప్రదేశంలో వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, కార్మిక చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, వేధింపులు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐ కృష్ణ మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య యజమానులు తమ దగ్గర పని చేసే కార్మికులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. వలస కార్మికులు తీసుకుంటున్న ఆహారంపై శ్రద్ధవహించాలని, రాబోయే సీజన్లో పౌష్టికాహారం లేక వీరోచనాలు, వాంతులతో వలస కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన దగ్గర పనిచేసే కార్మికుల యోగక్షేమాలు మన బాధ్యతగా పరిగణించాలని, కార్మికుల చట్టం ప్రకారం వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించాలని, పని ప్రదేశంలో కనీస వసతులు ఉండాలని, వారికి ప్రత్యేకంగా టాయిలెట్స్ ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే చికిత్స చేసేందుకు పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్మికుల రవాణా సమయంలో సైతం నిబంధనలు పాటించాలని, పని ప్రదేశాలలో మైనర్లను ఎట్టి పరిస్థితుల్లో విధులలో చేర్చుకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిసిపిఓ కమలాకర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ్మోహన్, సంబంధిత అధికారులు, ఇటుక బట్టీలు, హోటల్, కిరాణ, క్లాత్ స్టోర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో దర్యాప్తులు స్పీడప్...

హైదరాబాద్: తెలంగాణలో నోటీసులు.. విచారణలు.. ఆరోపణలు, అనుమానాలపై దర్యాప్తులు. మేడిగడ్డ నుంచి మొదలు పెడితే.. అన్ని శాఖల్లో జరిగిన అవకతవకలపై విచారణలను నడుస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో ఇదే నడుస్తోంది. ఇన్నాళ్లు అదిగో.. ఇదిగో అన్న ప్రచారాలు ఇప్పుడు నిజాలవుతున్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ పాలన. అభివృద్ధి మాట ఏమో కానీ.. అరాచకాలు, అక్రమాలు, అవినీతికి కేరాఫ్‌గా నిలిచాయి. ఇది మేం అంటున్న మాట కాదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలు.. చెబుతున్న మాటలు.. తాము కేవలం మాటలు మాత్రమే చెప్పం. అన్నింటిని వెలికితీస్తాం.. బీఆర్ఎస్ నేతల బాగోతాలను బయటపెడతాం అంటూ ప్రభుత్వ పెద్దలు ఇప్పటికే చెప్పారు. చెప్పినట్టుగానే విచారణ కమిషన్‌లకు ఆదేశించారు. ఇప్పుడు ఆ విచారణలు మొదలయ్యాయి. ఫస్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి వద్దాం.. ఈ ప్రాజెక్ట్‌లోని మూడు కీలక బ్యారేజ్‌లు ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా పోయాయి. మేడిగడ్డ కుంగిపోయింది. ప్రస్తుతం అక్కడ రిపేర్లు కూడా కొనసాగుతున్నాయి. బట్ అసలు ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? అనే దానిపై జస్టిస్ పీసీ ఘోష్ హెడ్‌గా ఓ కమిషన్ విచారణ జరుపుతోంది. అయితే ఈ కమిషన్ డెడ్‌లైన్ ఈ నెల 30తో ముగుస్తుంది. మరి విచారణ పూర్తౌందా? దీనికి ఆన్సర్ నో అనే చెప్పాలి. నెల రోజులైంది ఈ కమిషన్ విచారణ ప్రారంభించింది. ఈ టైమ్‌లో ప్రాజెక్ట్‌ను విజిట్ చేసింది కమిషన్.. ఇప్పటి వరకు 54 ఫిర్యాదులు అందాయి. అందులో నష్టపరిహారానికి సంబంధించినవి కూడా ఉన్నాయి. అధికారులను విచారిస్తున్నారు. సో విచారణ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని చెప్పాలి. అంటే డెడ్‌లైన్ లోపు విచారణ పూర్తి కాదు. ఇదే విషయాన్ని చంద్రఘోష్ కూడా చెబుతున్నారు. అసలు విషయాలు, నిజాలు తెలుసుకోకుండా పూర్తి నివేదిక ఇవ్వలేమంటున్నారు ఆయన.. అంటే కమిషన్ డెడ్‌లైన్ ఎక్స్‌టెండ్ అవ్వడం కన్ఫామ్ అనే చెప్పాలి. బట్ జస్టిస్ పీసీ ఘోష్ బ్యారేజీల పరిశీలిస్తూనే.. బాధ్యులపై ఫోకస్ చేస్తున్నారు. ప్లానింగ్, డిజైన్స్, కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు.. టెయిల్ వాటర్, షూటింగ్ వెలాసిటీపై ఆరా తీస్తుంది. దీనికి సంబంధించి ప్రాజెక్ట్ ఇంజనీర్స్‌తో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటుంది. అటు నిర్మాణ సంస్థల ప్రతినిధులపై కూడా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది కమిషన్.. అసలు బుంగలు ఎలా పడ్డాయి? ఎందుకు పడ్డాయి? ఎవరి నిర్లక్ష్యం దీనికి కారణం? ఇలా ప్రతి ఒక్క విషయంపై ఫోకస్ చేస్తుంది కమిషన్.. ప్రస్తుతం అధికారులు, నిర్మాణసంస్థల వరకు వెళ్లింది కమిషన్. మరి ముందు ముందు ఎవరి మెడకు చుట్టుకుంటుందో చూడాలి. నెక్ట్స్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు, వాటి కోసం చేసిన అప్పులు.. దీనిపై కూడా జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్ కూడా విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ కూడా దర్యాప్తును స్పీడప్ చేసింది. ప్రస్తుత, మాజీ అధికారులను విచారిస్తూనే ఉంది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం..చత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై కమిషన్ మెయిన్‌గా ఫోకస్ చేసింది. ఇంధనశాఖ మాజీ కార్యదర్శి అర్వింద్ కుమార్.. మాజీ ట్రాన్స్-జెన్కో సీఎండీ ప్రభాకర్ రావుపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే ప్రస్తుతం తాజా, మాజీ ఉన్నతాధికారులకు మాత్రమే నోటీసులు జారీ అయ్యాయి ఇక ముందు ముందు మరింత మందికి ఈ నోటీసులు, విచారణలు విస్తరించనున్నాయి. ఇక గొర్రెల స్కామ్ అప్‌డేట్ ఏంటో తెలుసా? ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన మాజీ పశుసంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్‌డీ కల్యాణ్‌ను ఏసీబీ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వారిని కస్టడీకి పర్మిషన్ ఇచ్చింది నాంపల్లి కోర్టు.. మీకు తెలుసుగా.. గొర్రెల పంపిణీలో ఏకంగా 700 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ చెబుతోంది. గొల్ల కురుమలకు బదులుగా.. ప్రైవేట్ వ్యక్తుల అకౌంట్స్‌లోకి నిధులు మళ్లించి డబ్బును దోచేశారు. ఇప్పటి వరకు మొత్తం 10 మంది నేతలను గుర్తించగా.. ఆరుగురిని అరెస్ట్ చేశారు. అయితే ఇప్పుడు ఏసీబీ విచారణతో మరికొంత మంది పెద్దల పేర్లు బయటికి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం కస్టడీలో ఉన్న వారిలో ఒకరు మాజీ మంత్రి ఓఎస్‌డీ కాబట్టి.. ఆయన మెడకు ఈ కేసు చుట్టుకుంటుందా? అనే అనుమానాలు కనిపిస్తున్నాయి. స్కామ్ అయినా.. అవినీతి ఆరోపణలు అయినా.. అన్నింటి రూట్స్ కూడా బీఆర్ఎస్ పాలనలోనే ఉన్నాయి. అరెస్ట్ అయినవారు.. విచారణతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కూడా అప్పటి అధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ పెద్దలు, నేతలే ఉన్నారు. మొత్తంగా చూస్తే విచారణ మాత్రం చాలా వేగంగా జరుగుతుంది. మరి ఇవి ఓ ముగింపు దశకు వచ్చే సరికి మరేంత మంది జాతకాలు మారతాయనేది చూడాలి. ఇప్పటికే డొంక కదలడమైతే ప్రారంభమైంది.. ఇదైతే కన్ఫామ్. పవర్ నోటీసులపై కిం కర్తవ్యం: 6 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అంతకన్నా ఘోర పరాభవంతో చతికిల బడిన తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు నోటీసులు అందాయి. ఆయన సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించి ఈ నోటీసులు జారీ అయ్యాయి. 'విద్యుత్ కొనుగోళ్లలో మీ పాత్ర ఏమిటి' అని పవర్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. 2024, జూన్ 30వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్ పాత్రపై కమిషన్ అనుమానాలు వ్యక్తం చేసింది. లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాలని కమిషన్ పేర్కొంది. విద్యుత్ ఒప్పందాలపై మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు అర్వింద్, ఎస్‌కే.జోషి, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి తెలిపారు. జూన్ 15 వరకు తాము వివరణ కోరామని, కేసీఆర్ గడువు కోరడంతో జూన్ 30 వరకు పెంచామని తెలిపారు. పవర్ కమిషన్ నోటీసులపై బీఆర్ఎస్ నేతలు స్పందించినట్లు తెలుస్తోంది. జూన్ 30వ తేదీలోపు సమాధానం ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈమేరకు కేసీఆర్ గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈమేరకు అధికారుల నుంచి పూర్తి సమాచారం తెప్పించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు జూన్ 30 వరకు కాకుండా జూలై 30 వరకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కమిషన్‌ను కోరారు. కేసీఆర్ ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోయినా.. అసంపూర్తిగా ఉన్నా..

నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించినా విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈమేరకు తాజా నోటీసుల్లో కమిషన్ స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు కేసీఆర్‌కు నోటీసులు అందడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ, కేసీఆర్ తనయ కవిత తిహార్ జైల్లో ఉన్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెడకు ఉచ్చు బిగుసుకుంటోంది. ఈ క్రమంలో విద్యుత్ ఒప్పందాలకు సంబంధించిన నోటీసులు రావడంత కలవర పెడుతోంది .బీఆర్ఎస్‌కు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతుండడంతో ఆ పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఘోర ఓటమి, తాజా నోటీసుల నేపథ్యంలో మరికొందరు అధికార కాంగ్రెస్‌తోపాటు, కేంద్రవో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ అయితే పార్టీకి భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశంతో పార్టీ వీడేందకు చాలా మంది సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

# అభివృద్ధి పనులు ఆగకూడదు

రంగారెడ్డి: కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం నిర్వహించారు. అధికారులతో మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఎలాంటి అభివృద్ధి జరగకుండా పెండింగ్లో ఉన్న పనులను సైతం పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్యలను డ్రైనేజీ సమస్యలను మంచినీటి సమస్యలను నిర్మూలించామన్నారు. ప్రభుత్వం మారిన ఆరు నెలల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోగా గత సంవత్సరంలో 65 కోట్ల రూపాయలతో రోడ్లు డ్రైనేజీ మంచినీటి పైప్లైన్ లకు శంకుస్థాపనలు చేసి టెండర్లు జరిగిన అలాంటి పనులను పక్కన పెడుతున్నారని జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కొరకు ఎక్కడికి వెళ్లడానికైనా వెనకాడననితి అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.

# మాది నిరంతర పోరాటమే

యాదగిరిగుట్ట: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే "కూనంనేని సాంబశివరావు" హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ తో పొత్తు ఉంది కదా అని.. తాము ఉద్యమాలు ఆపమనీ.. ప్రజల పక్షాన తమది ఎప్పుడూ నిరంతర పోరాటమే అని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు భావాలు ఈ సమాజానికి కాంతిరేఖలంటూ కామెంట్స్ చేశారు. మొన్నటి ఎంపి ఎన్నికల్లో బిజెపికి చావు తప్పి కళ్ళు లొట్టబోయిన ఫలితాలు వచ్చాయనీ ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కొవ్వత్తిలా కరిగి.. బిజెపికి వెలుగులు పంచిందనీ సెటైర్లు వేశారు. ఏపీలో జగన్.. తెలంగాణ లో కేసీఆర్ మాదిరిగా.. వచ్చేసారి మోడీకి అలాంటి ఫలితాలే రావొచ్చనీ సాంభశివరావు జోస్యం చెప్పారు. యాదగిరిగుట్టలో దళిత హక్కుల పోరాటసమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు..

# ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయండి

**-ముఖ్యమంత్రికి విన్నవించడం ల్యాబ్ టెక్నీషియన్లు**

హైదరాబాద్: ఏడు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వాన్ని నిర్వహించిన పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయాలని ల్యాబ్ టెక్నీషియన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు. గత ఏడేళ్లుగా అప్పటి టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి నియామకాలు చివరి దశకు చేరుకున్న తమను ఉద్యమాలు తీసుకోకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ఆ నియామక ప్రక్రియను పక్కకు పెట్టి మరో మారు నోటిఫికేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు తీవ్రంగా కలిచి వేస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం నిర్వహించిన నోటిఫికేషన్ల ఆధారంగానే నియామక ప్రక్రియ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఇప్పటికే రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్న తమ జీవితాలు గోచారంగా మారుతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.

# అత్యాచారం చేస్తానని బెదిరిస్తున్నాడు

హైదరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ పిఎస్ పరిధిలోని ఓ మహిళను తరుచూ ఎదురింటి వ్యక్తి తప్పా తాగి వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తాడని అతను బయటికి వెళ్లినప్పుడల్లా ఇంటి ముందు కూర్చొని తాగుతూ నిన్ను రేప్ చేస్తానని అనడమే కాకుండా మా అత్తయ్యని కూడా మా ఇద్దరు చిన్న పాపలను కూడా తీసుకుపోయి రేప్ చేసి చంపేస్తానని బెదిరిస్తుంటాడని తెలిపింది. గాంధీనగర్ పిఎస్ పోలీసులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన కూడా ఇన్స్పెక్టర్ పట్టించుకోవడం లేదని అనంతరం డిసిపి దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేసిన కూడా ఓ సారి చెప్పడంతో తిరిగి మళ్లీ ఆ వ్యక్తి అలాగే ప్రవర్తిస్తున్నాడని గోడు వెల్లబోసుకుంది. ఇప్పటివరకు అతను 10 సార్లు బెదిరించాడని చెప్పింది. పోలీసులు తమకు న్యాయం చేయాలని తన భర్త, అత్తను తన పిల్లలను రక్షించాలని విన్నవించుకుంది.

# గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క .**

**ములుగు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి**

**అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు.**

**త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం**

జయశంకర్ భూపాలపల్లి, గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని , అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ,త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

బుధవారం ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయం లో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే లతో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు.

ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని , వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని , కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కన్నారు అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని గుత్తి కోయా ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆశ అంగన్వాడీల సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పపువ్వు చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తద్వారా గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు అడవి పచ్చదనంగా మారుతుందని ఇప్పపువ్వు , గింజల సేకరణ ద్వారా గిరిజనులకు ఉపాధి లభ్యం అవుతుంది కాబట్టి వాటి పెంపకంపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి వాటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సరిహద్దు దగ్గరగా ఉన్న నేపథ్యంలో జిల్లాలోకి మాదకద్రవ్యాలు వచ్చే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉండే గుత్తి కోయ గ్రామాలకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా స్టాక్ రూమ్స్ ఏర్పాటు చేసుకోవాలని , మహిళలు స్వయం ఉపాధి కుటీర పరిశ్రమలను నెలకొల్పే అంశంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందడంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని వరద ముంపు ప్రాంతాలలో ఫ్లెడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతాలలో నిరంతరం విద్యుత్ సేవలు అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజల నుంచి వచ్చిన సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారితనంగా వాటి సాధ్యాలను వెంటనే వారికి వివరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డిడి పోచాం, డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్ , ఓ రాజ్ కుమార్, జిసిసి జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన , ఐటీడీఏ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కరీంనగర్ లో కరుణించని వరుణుడు

కరీంనగర్: సీజన్లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ శాస్త్రవేత్తలు అంచనా వేసినా కురవాల్సిన వర్షపాతం కన్నా కరీంనగర్ జిల్లాలో 40, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 30, జగిత్యాల జిల్లాలో 35, పెద్దపల్లి జిల్లాలో 48 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయింది. ఉమ్మడి జిల్లాలోని 7 శాతం మండలాలు మినహా 93 శాతం మండలాల్లో లోటు వర్షపాతం నెలకొంది. గత యాసంగిలో ఆయకట్టుకు ముందుగానే ప్రాజెక్టుల నీటిని నిలిపి వేయటం. ఎల్లంపల్లి ప్రాజెక్టునుంచి ఎత్తిపోతలు లేకపోవటం, ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో భూగర్భ జలమట్టం సగటున 49 మీటర్ల నుంచి 13.2 మీటర్లవరకు పడిపోయి పంటలసాగుకు ప్రతిబంధకంగా మారింది. ఉమ్మడి జిల్లాలో జూన్ ఫస్ట్ నుంచి ఇప్పటివరకు కురియాల్సిన సాధారణ వర్షపాతం అంటే తక్కువ వర్షపాతం నమోదయింది. కరీంనగర్ జిల్లాలో 75.5 మిల్లీమీటర్ల సాదారణ వర్షపాతం కురియాల్సి ఉండగా 47 మిల్లీమీటర్లు కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 81.0 మిల్లీ మీటర్లకు 49.2 ఎంఎం లు, జగిత్యాల జిల్లాలో 83.3 ఎంఎం లకు 53.9 ఎంఎంలు, పెద్దపల్లి జిల్లాలో 79.9 ఎంఎం లకు 41.5ఎంఎంల వర్షపాతం నమోదైంది.రైతులు ఏప్రిల్, మే మాసాల్లోనే దుక్కులు చేసుకుని ఎరువులు, పూడికమట్టి పొలాల్లోకి పోసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో జూన్ మొదటి వారం నుంచే పసుపు, మక్కలను విత్తుకోవటం, పత్తివిత్తనాలు నాటడం, జనుము, జీలుగ, పెసర, సోయాబీన్ వంటి పంటల విత్తనాలను విత్తుకోవటాన్ని రైతులు ఆరంబించినా వర్షాల్లేక వేసిన విత్తనాలు మొలకెత్తే పరిస్థితి లేకపోవటం, ఎండల తీవ్రత మళ్లీ పెరగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బావులు, బోర్లలో నీటిలభ్యత ఉన్న రైతులు వరినార్లను పోస్తుండగా మరో పక్షం రోజులు వర్షంలేకుంటే సాగుబడి కష్టసాధ్యమని రైతులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం వరి ప్రధాన పంటకాగా స్వర్ణవంటి దీర్ఘకాలిక రకాల వరినార్లకు అదనుదాటనుంది. ఉమ్మడి జిల్లాలో అన్ని పంటలసాగు 12 లక్షల ఎకరాలు దాటనుందని అంచనా వేయగా ఇందులో వరి, పత్తి, మక్క, పసుపు ప్రధాన పంటలుగా ఉండనున్నాయి. ఇప్పటివరకు భారీవర్షం నమోదుగాకపోవటంతో భూగర్భ జలమట్టం పెరగకపోగా నేలలోని వేడిమి తగ్గక విత్తనాల మొలకశాతం గణనీయంగా తగ్గనుంది. నాలుగు జిల్లాల్లో ఇప్పటి వరకు సాగు విస్తీర్ణం కనీసం 7 శాతానికి కూడా చేరలేకపోవటం ప్రతికూలతను వెల్లడిస్తుండగా ముసురు వర్షం కురిస్తేనే వాతావరణం చల్లబడి, భూగర్భ జలమట్టం పెరిగి పైరుసాగుకు దోహదపడనుంది.

మరోవైపు శ్రీరాంసాగర్, మిడ్ మానేరు, లోయర్ మానేర్, శ్రీపాదఎల్లంపల్లి తదితర అన్ని ప్రాజెక్టుల్లోనూ నీటినిల్వలు కనిష్టస్థాయికి చేరి వరద రాకుంటే పంటలకు ఏమాత్రం విడుదల చేయలేని పరిస్థితి ఉంది. వరుణుడి కరుణ పైనే పంటలసాగు విస్తీర్ణం ఆధారపడి ఉంది.పంటల ఆదను దాట లేదని, రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు.తడిపొడి దుక్కులో చిత్త నాలువేసి నష్టపోవద్దు. ఆరుతడి పంటలను కనీసం 70-80 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదై వాతావరణం చల్లబడిన తరువాతనే విత్తుకోవాలని సూచిస్తున్నారు. సోయా బీన్. మక్క, పసుపు, పత్తి, కంది, పెసర మినుమువంటి వాటిని పంటల రకాలు, కాలపరిమితిని బట్టి జులై నెలాఖరు వరకు విత్తు కోవచ్చని చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. నీటి వసతిగల రైతులు వరినార్లు ప్రస్తుతం పోసుకోవచ్చని సూచించారు.

# తెలంగాణలో శాంతి భద్రతలు మాయం

హైదరాబాద్: తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్ లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నదని గుర్తు చేశారు. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్ ను భక్షించే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య అని హరీష్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో భవాని సేన్ గౌడ్ ఎస్ఐ విధులు



నిర్వహిస్తున్నాడు. ఎస్సై భవాని సేన్ గౌడ్ తన ఇంటి దగ్గరలో ఉండే ఓ మహిళా కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి "ఇంట్లో జారి పడి కాలు విరిగింది లేవలేకపోతున్నాను.. వచ్చి సాయం చేయమని" ప్రాధేయపడ్డాడు. ఇంటికి వచ్చిన మహిళా కానిస్టేబుల్ ను సర్వీస్ రివాల్వర్ తో బెదిరించి అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. రెండు రోజుల క్రితం సదరు మహిళా కానిస్టేబుల్ ఇంట్లోకి చొరబడి మరోసారి అత్యాచారం చేశాడు. తనకు మంత్రి అండదండలు ఉన్నాయని ఎవరూ ఏమీ చేయలేరని పలుమార్లు మహిళా కానిస్టేబుల్ ను భయభ్రాంతులకు గురి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సదరు ఎస్ఐని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## 'సత్యభామ' చేసినందుకు గర్వంగా ఉంది: కాజల్ అగర్వాల్



కాజల్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'సత్యభామ' (%ఖాఫ్ష్త్రుఋఎష్త్రుఋఋ వీశీజఅవ%). సుమన్ చిక్కాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం జాన్ 7న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రబృందం ప్రెస్‌మీట్‌లో సినిమా విశేషాలు పంచుకుంది. ఆమెతో పోల్చడమే నాకు గౌరవంగా ఉంది. నేను ఇప్పటివరకు ఇలాంటి పాత్రలు చేయలేదు. ఈ పాత్రను సవాలుతో స్వీకరించాను. స్టోరీ చాలా నచ్చింది. కథ వినగానే కొత్తగా అనిపించింది. అందుకే వెంటనే ఓకే చేశాను. ఇలాంటి సినిమా చేసినందుకు గర్వంగా ఉంది. ఇది ఓ బాధ్యతగా తీసుకున్నా. చాలా ప్రిపేర్ అయ్యాను. స్టంట్స్ నేర్చుకున్నా. ఛాలెంజింగ్‌గా అనిపించింది. నటన అంటే నాకు ఇష్టం. దానికి ప్రాధ్యాన్యమిస్తాను. అందుకే కష్టపడ్డాను. ఇలాంటి సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నా. కష్టపడితే సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని నేను నమ్ముతాను. ఈ కథకు కాజల్ మాత్రమే న్యాయం చేయగలరనిపించింది. ఇందులో యాక్షన్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. చేస్తాను. ఎప్పుడూ ఒకేతరహా చిత్రాల్లో నటించాలని రూల్స్ ఏం లేవు కదా. ఎలాంటి హద్దులు పెట్టుకోలేదు. సినిమా అంటే నాకు ఇష్టం. పెళ్లి తర్వాత ఏ విషయంలోనూ మార్పు రాలేదు. ఒకరిని ఎంచుకోవడం కష్టం. వాళ్లందరూ పోలీసులుగా అద్భుతంగా నటించారు. నేను ఈ పాత్ర చేశాకే ఇలాంటివి చేయడం ఎంత కష్టమో అర్థమైంది. లేదు. యాక్షన్ కొరియోగ్రాఫర్లు చాలా జాగ్రత్తగా నేర్పించారు. మా టీమ్ అంతా ఎంతో రీసెర్చ్ చేసింది. చాలా హెూంవర్క్ చేశాం.

## విశ్వక్ సేన్ "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" టార్గెట్ పెద్దదే... మరి అన్ని కోట్లు కొట్టడా..?

టాలీవుడ్ ఇండస్ట్రీ లో మంచి జోష్ లో కెరీర్ ను ముందుకు కొనసాగిస్తున్న యువ హీరోలలో విశ్వక్ సేన్ ఒకరు. ఈయన ఇప్పటి వరకు తన కెరీర్ లో చాలా సినిమాలలో నటించాడు.అందులో భాగంగా ఈయన నటించిన చాలా శాతం సినిమాలు మంచి విజయాలను అందుకోవడంతో ప్రస్తుతం ఈ నటుడికి తెలుగు లో మంచి గుర్తింపు ఉంది. ఆఖరుగా ఈ నటుడు గామి అనే భావిద్యమైన సినిమాలో హీరో గా నటించాడు. ఈ సినిమా భారీ అంచనాల నడుమ థియేటర్ లలో విడుదల అయ్యి బాక్స్ ఆఫీస్ దగ్గర డీసెంట్ కలెక్షన్ లను వసూలు చేసి మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే తాజాగా విశ్వక్ "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే సినిమాలో హీరో గా నటించాడు. ఈ మూవీ లో నేహా శెట్టి హీరోయిన్ గా నటించగా ... మోస్ట్ బ్యూటిఫుల్ నటీమణి అంజలి ఈ సినిమాలో ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతుంది. సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సూర్య దేవర నాగ వంశీ నిర్మించిన ఈ మూవీ ని రేపు అనగా మే 31 వ తేదీన థియేటర్ లలో విడుదల చేయనున్నారు. ఇకపోతే ఈ సినిమాకు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 8 కోట్ల మేర ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా మరో 2 కోట్ల మేర ప్రి రిలీజ్ బిజినెస్ జరిగినట్లు దానితో ఈ సినిమాకు మొత్తంగా వరల్డ్ వైడ్ గా 10 కోట్ల రిలీజ్ బిజినెస్ జరిగినట్లు ఈ సినిమా వరల్డ్



వైడ్ గా 11 కోట్ల షేర్ కలెక్షన్ లను రాబట్టినట్లు అయితే బ్రేక్ ఈవెన్ ఫార్ములా ను కంప్లీట్ చేసుకుని క్లీన్ హిట్ గా నిలవబోతున్నట్లు తెలుస్తోంది. మరి 11 కోట్ల షేర్ కలెక్షన్ లను రాబట్టడం అంటే చిన్న విషయం ఏమీ కాదు. సినిమాకు కనుక మంచి టాక్ వస్తేనే అది సాధ్యం అవుతుంది. మరి విశ్వక్ ఈ సినిమాతో పెద్ద టార్గెట్ ను క్రాస్ చేయడంలో సక్సెస్ అవుతాడా లేదా తెలియాలి అంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## అందుకే 'కల్కి' బడ్జెట్ ఎక్కువ: ప్రభాస్



నాగ్ అశ్విన్ – ప్రభాస్‌ల కాంబోలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' ఈ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో చిత్రబృందం ప్రమోషన్స్ మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ప్రభాస్ నాగ్ అశ్విన్‌లు ఓ ఆంగ్ల మీడియాతో ముచ్చటించారు. "కల్కి' గ్లోబల్ రేంజ్‌లో ఉండనుంది. దీన్ని దేశవ్యాప్తంగా ఉన్న వారితో పాటు అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం రూపొందించాం. అందుకే అంత ఎక్కువ బడ్జెట్ అయింది. దేశంలోని గొప్ప నటీనటులను తీసుకున్నాం. నన్ను అందరూ పాన్ ఇండియా స్టార్ అని పిలుస్తున్నారు. అది నాపై ఎలాంటి ప్రభావం చూపదు. కానీ, నన్ను అలా పిలవడాన్ని అభిమానులు ఇష్టపడతారు. వాళ్లకు ఆ పిలుపు సంతోషాన్నిస్తుంది' అని ప్రభాస్ అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. "కల్కి'సినిమా చూశాక ప్రేక్షకులు మరో ప్రపంచంలోకి వెళ్లొచ్చామనే భావనలో ఉంటారు. నేను 'అవతార్' చూశాక అలాంటి అనుభూతే పొందాను. ఒక కొత్త లోకాన్ని చూసినట్లు అనిపించింది. ఇప్పుడు 'కల్కి' చూశాక థియేటర్‌లో ఉన్న ప్రేక్షకులకు అలానే అనిపిస్తుంది. ఇందులోని పాత్రల పేర్లు కూడా ఇంటర్నేషనల్ ఆడియన్స్ కోసం పెట్టాం. వీటిలో ఎలాంటి మార్పులు చేయం' అని స్పష్టం చేశారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు ఇంగ్లిష్‌తో సహా మరికొన్ని విదేశీ భాషల్లోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఇందులో కీలకమైన బుజ్జి వాహనాన్ని ఆవిష్కరించారు. ఆ వెహికల్‌ను పలు నగరాల్లో నడుపుతూ టీమ్ మూవీ ప్రమోషన్స్ చేస్తోంది. చెన్నై వీధుల్లో 'బుజ్జి' చేసిన సందడికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఈ వాహనాన్ని డ్రైవ్ చేయాలంటూ టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ ను దర్శకుడు నాగ్ అశ్విన్ కోరారు. ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా ఆయన్ను ఆహ్వానించారు. అలాగే బుజ్జి, భైరవకు సంబంధించిన స్పెషల్ వీడియో ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో ఈనెల 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశు


## పోలీసులతో గొడవపడ్డ నివేదా పేతురాజ్.. వైరలవుతోన్న వీడియో



హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. కారులో ప్రయాణిస్తోన్న నివేదను (%చీఱఙవ్ష్త్రు ూవ్ష్త్రబతీఋయ%) పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## ప్లాస్టిక్ బాక్సులు, ప్లేట్స్ వాడుతున్నారా.. జర జాగ్రత్త !

ఇటీవల ప్లాస్టిక్ వాడకం మరీ ఎక్కువైంది. ఒకప్పుడు అరుదైన సందర్భాల్లో మాత్రమే వాడేవాళ్లు. కానీ.. ప్రస్తుతం అనేక రూపాల్లో ప్లాస్టిక్ మన ఇంటిని డామినేట్ చేస్తోంది. బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కుర్చీలు, టేబుల్ కవర్లు, అలంకరణ వస్తువులు, స్టిక్కర్లు ఇలా.. ప్రతీ ఒక్కటి ప్లాస్టిక్ మయంగా మారిపోతోంది. కానీ ఇది చాలా హానికరమని నిపుణులు ఎప్పటి నుంచో చెప్తూనే ఉన్నారు. ఇప్పటికే ప్రపంచ పర్యావరణ వ్యవస్థపై, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ నెగెటివ్ ఎఫెక్ట్ చూపుతోంది. ఈ మధ్య పలువురు ప్లాస్టిక్ టిఫిక్ బాక్సులను, ప్లేట్లను యూజ్ చేస్తున్నారు. కానీ ఇది క్యాన్సర్ కారకం. చివరికి ప్లాస్టిక్ కంటైనర్‌లో ఉంచిన నీరు కూడా కలుషితమై విషపూరితం అవుతుందట. ప్లాస్టిక్‌తో తయారయ్యే వస్తువుల వాడకం, వాటిలో ఆహారాలను, పానీయాలను భద్రపరిచి వినియోగించడం చాలా ప్రమాదకరం. దీనివల్ల మైక్రోప్లాస్టిక్స్ మానవ శరీరంలోకి ప్రవేశిస్తాయి. అంతేకాకుండా ప్లాస్టిక్ ఉత్పత్తులలో (బిస్ఫినాల్) అనే ప్రాణాంతక రసాయనం ఉంటుంది. బిస్ఫినాల్ రసాయనాలకు గురికావడంవల్ల హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. రీ ప్రొడక్టివ్ హెల్త్‌పై ఎఫెక్ట్ వల్ల సంతానలేమి సమస్యలు, వివిధ క్యాన్సర్లు. చర్మ రోగాలు వస్తాయి. అలాగే



ప్లాస్టిక్ ప్లేట్లు, టిఫిన్ బాక్సులు కొంతకాలం వాడి బయట పడేయడంతో అవి పర్యావరణానికి హాని చేస్తాయి. ఫుడ్ సైక్లింగ్ లేదా వివిధ కాలుష్యాల ద్వారా మళ్లీ మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే ప్లాస్టిక్ వాడకూడాదని నిపుణులు సూచిస్తున్నారు. ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారాలు తీసుకెళ్లడం, నిల్వచేయడం, తినడం మరింత హానికరం.

## షుగర్ ఉన్నవారు.. చెరుకు రసం తాగొచ్చా..

ఎండాకాలం వచ్చిందంటే చాలు అందరికీ తిప్పలు మొదలవుతూ ఉంటాయి. ఎందుకంటే ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు ఎంతో మంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఇక మండే ఎండలకు ఇంటి నుంచి కాలు బయటపెట్టాలంటేనే భయపడిపోతూ ఉంటారు. కానీ ఏం చేస్తాం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగమో.. లేదంటే ఇతర పనులను మీద బయటకు వెళ్లాల్సిందే. దీంతో ఎండా కాలంలో బయటికి వెళ్ళినప్పుడు ఉపశమనం కోసం ఏదో ఒకటి తాగడం లాంటివి చేస్తూ ఉంటారు. ఇలా ఎండాకాలం లో ఎక్కడికి వెళ్తున్నా అందుబాటులో ఉండే పానీయం ఏదైనా ఉంది అంటే అది చెరుకు రసం అని చెప్పాలి. రోడ్డు వెంట వెళుతుంటే ప్రతిచోట ఇలా చెరుకు రసం బండ్లు కనిపిస్తూ ఉంటాయి. ఈ క్రమం లోనే ఇలా ఎండ వేడిని తట్టుకునేందుకు కాస్త ఉపశమనాన్ని పొందేందుకు ఎంతో మంది చెరుకు రసం తాగడం లాంటివి చేస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే.

అయితే కొంతమంది మాత్రం చెరుకు రసం తాగడానికి భయపడిపోతూ ఉంటారు. వాళ్లే ఇక మధుమేహంతో బాధపడుతున్న వారు. సాధారణంగా చెరుకు రసంలో తీపి ఎక్కువగా ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే అటు షుగర్ తో బాధ పడుతున్న వారు చెరుకు రసం



తాగొచ్చా లేదా అని ఎప్పుడూ అనుమాన పడుతూ ఉంటారు. ఈ అనుమానం తోనే కొన్నిసార్లు తాగకుండా సైలెంట్ గానే ఉండి పోతారు. అయితే మధుమేహం ఉన్నవారు చెరుకు రసం తాగొచ్చా అంటే అసలు వద్దంటున్నారు వైద్య నిపుణులు. ఇవి జ్యూస్ తాగినప్పుడు మధుమేహం లేని వారిలో కూడా షుగర్ లెవెల్స్ స్వల్పంగా పెరిగినట్లు అధ్యయనం లో తేలింది అంటూ చెబుతున్నారు. చెరుకు రసంతో పలు ఉపయోగాలు ఉన్నప్పటికీ డయాబెటిస్తో బాధపడుతున్న వారు మాత్రం దానికి దూరంగా ఉండటమే మంచిది అని సూచిస్తున్నారు.

## తేలు కుట్టిన చోట.. ఉల్లిపాయ పెడితే ఏం జరుగుతుందో తెలుసా?

సాధారణంగా వ్యవసాయ పనులు చేస్తున్న సమయంలో పాములు లాంటి జీవులు అటు రైతులకు ఎన్నో ఇబ్బందులు కలగజేస్తూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే. ఎక్కడో కళ్లకు కనిపించకుండా చాటున దాగి ఉన్న పాములు ఇక కాటు వేయడం లాంటివి చేస్తాయి అయితే కేవలం పాములు మాత్రమే కాదు తేళ్లు కూడా ఇలా దాడి చేస్తూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే. అయితే పాములు కుడితే విషం ఎంతో ప్రమాదకరమైనది కాబట్టి కేవలం నిమిషాల వ్యవధిలో చనిపోయే ప్రమాదం ఉంటుంది. అయితే తేలు కుట్టినప్పుడు కొన్నిసార్లు చనిపోయే ప్రమాదం లేకపోయినప్పటికీ దారుణమైన నొప్పితో విలవిలలాడే పరిస్థితి కారణమవుతూ ఉంటుంది. అయితే తేలు కుట్టినప్పుడు ఇక ఎంతోమంది విషం విరిగిపోవడానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఇక కొంతమంది కొన్ని పిచ్చి పనులు కూడా చేస్తూ చివరికి ప్రాణాలు మీదికి తెచ్చుకుంటారు. అయితే తేలు కుట్టిన చోట ఉల్లిపాయ పెడితే విషయం విరిగిపోతుంది అని చాలామంది నమ్ముతూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. దీనిలో వాస్తవం ఎంత ఉంది అన్న విషయం ఇప్పుడు తెలుసుకుందాం. ఉల్లిపాయను సగానికి కోసి తేలు కుట్టిన వెంటనే.. అది కుట్టిన చోట రాస్తే ఐదు నిమిషాల్లో తేలు విషం మాయమైపోతుందని చాలామంది చెబుతూ ఉంటారు. అయితే దీనికి ఎక్కడ శాస్త్రీయ ఆధారాలు మాత్రం లేకపోవడం గమనార్హం. సాధారణంగానే ఉల్లిపాయలో యాంటీ ఇంఫ్లమేటరీ లక్షణాలు



ఉంటాయి. దీంతో ఇది తేలుకాటుకి ప్రభావవంతంగా పనిచేయకపోవచ్చు అని నిపుణుల అంచనా. అయితే తేలు కుట్టినప్పుడు విషం ప్రమాదకరం కాకపోయినప్పటికీ వాటిలోనే స్కార్పియన్స్ లాంటి కొన్ని విషపూరితమైన జాతులు కుడితే మాత్రం ప్రాణాంతకం అయ్యే అవకాశం ఉందట. అంతేకాకుండా అగ్గిపుల్లలకు ఉండే పొడిని కలిపి తేలు కుట్టిన చోటు రాస్తే కూడా విషం పోతుందని మరి కొంతమంది అంటుంటారు. ఇక దీనికి కూడా శాస్త్రీయ ఆధారాలు లేవు అని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇలాంటి నాటు పద్ధతులను పాటించకుండా ఏదైనా విష కీటకం కాటుకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది

## తామర గింజల వల్ల అద్భుతమైన ప్రయోజనాలు..!

పూల్ మఖానాను ఎక్కువగా తామర విత్తనాలని కూడా పిలుస్తూ ఉంటారు. చాలామందికి వీటి యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తెలియవు ఇవి ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు అంతకుమించి ఉంటాయి.. డయాబెటిస్, జీర్ణ వ్యవస్థలు, ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు..పూల్ మఖానాను తీసుకోవడం వల్ల లభించే అటువంటి ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి మనం తెలుసుకుందాం.. పూల్ మఖానాను షుగర్ పేషెంట్లు తినడం వల్ల చాలా ఉపయోగం ఉంది. ఇందులో ఎక్కువగా గ్లైసి మిక్ ఇండెక్స్ కూడా కలిగే ఉంటుంది. దీని వల్ల షుగర్ పేషంట్ల రక్తంలోని సుగర్స్ లెవ్వాల్ ను కూడా పెరగకుండా అడ్డుపడతాయి. అంతేకాకుండా ఇది ఎక్కువగా జీర్ణం అవ్వడం కూడా జరుగుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది. పూల్ మఖానాను అధిక శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది.. అలాగే మలబద్ధకం అజీర్ణం అసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. శరీరంలో ఉండే వాపు నొప్పిని కూడా తగ్గించేలా చేస్తాయి. గుండె జబ్బులు ఇతరత్న దీర్ఘకాలిక వ్యాధులను కూడా తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

పూల్ మఖానాను ఇన్సులిన్ నిరోధకను కూడా తగ్గిస్తుంది. అలాగే సంతాన ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎక్కువగా గ్లైసి మిక్ ఇండెక్స్ కూడా కలిగే ఉంటుంది. దీని



వల్ల షుగర్ పేషంట్ల రక్తంలోని సుగర్స్ లెవ్వాల్ ను కూడా పెరగకుండా అడ్డుపడతాయి. అంతేకాకుండా ఇది ఎక్కువగా జీర్ణం అవ్వడం కూడా జరుగుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది. పూల్ మఖానాను అధిక శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఈ తామర గింజలలో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల ఎక్కువగా కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీనివల్ల బరువు కూడా తగ్గు అవకాశం ఎక్కువగా ఉంటుంది. పూల్ మఖానాను ప్రోటీన్, ఫైబర్ ,ఐరన్ ,మెగ్నీషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి.. వీటిని కనీసం 20 నిమిషాలు నానబెట్టి.. ఫ్రై కాని కూర కాని చేసుకొని తినవచ్చు. అయితే ఇందులోకి నిమ్మరసం కొత్తిమీర కలుపు తినడం వల్ల మరింత లాభాలు ఉంటాయి.పూల్ మఖానాను మార్కెట్లో ఎక్కడైనా సరే ఇవి దొరుకుతాయి

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**